E-Paper.prajagonthukadigital.net

# ప్రజా గొంతుక

సబ్ ఎడిటర్ చింతల మధుకృష్ణ
డిజిటల్ పత్రిక

విలేకర్లు కావలెను
ప్రజా గొంతుక
ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు
సంప్రదించండి. 9948686969

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 2 బులిటెన్ : 65 (కాంప్లిమెంటరీ కాపీ) 27-1 - 2024 పేజీలు : 14

Digital Edition

# రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా పాలన

2లో



- నిరంకుశ ప్రభుత్వాలకు తావులేదు
- గత పదేళ్లలో రాజ్యాంగ విలువలకు తిలోదకాలు
- ప్రస్తుత ప్రజాపాలనలో ప్రజలకు చేరువగా ప్రభుత్వం
- పథకాల అమలు..హామీలు నెరవేర్చే క్రమంలో నిర్ణయాలు
- టిపిపిఎస్సీ ప్రక్షాళనతో నిరుద్యోగులకు మంచి రోజులు
- గణతంత్ర వేడుకల్లో గవర్నర్ కీలక వ్యాఖ్యలు



గణతంత్ర దినోత్సవం సందర్భంగా తెలంగాణ గవర్నర్ తమిళి సై సౌందర రాజన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పిదాలను ఎత్తి చూపారు. 'పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలో రాజ్యాంగ విలువలు విధ్వంసానికి గురయ్యాయన్నారు. ప్రజా ప్రభుత్వంలో వాటిని నిర్మించుకుంటున్నాం.

## గవర్నర్ పక్షపాత వైఖరిని ప్రజలు గమనిస్తున్నారు: కేటీఆర్



హైదరాబాద్,

గవర్నర్ వ్యవహరిస్తున్న పక్షపాత వైఖరిని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తెలంగాణ ఉద్యమం కోసం కొట్లాడిన దాసోజు శ్రవణ్, ఎరుకల సామాజిక వర్గానికి చెందిన సత్యనారాయణను గత ప్రభుత్వం ఎమ్మె ల్సీలుగా నామినేట్ చేస్తే.. రాజకీయపరమైన సంబంధాలు ఉన్నాయని చెప్పి వారి అభ్యర్థిత్వాన్ని గవర్నర్ తిరస్కరించారని విమర్శించారు. కానీ ఇప్పుడు ఒక పార్టీ అధ్యక్షులుగా ఉన్న కోదండరాంను ఎలా ఆమోదిస్తున్నారని ప్రశ్నించారు. ప్రభుత్వం నుంచి లెటర్ రాగానే ఆగమేఘాల మీద ఎలా సంతకం చేశారో గవర్నర్ చెప్పాలని డిమాండ్ చేశారు. 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా తెలంగాణ భవన్‌లో జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న శ్రవణ్, సామాజిక ఉద్యమంలో పాల్గొన్న సత్యనారాయణకు రాజకీయ నేపథ్యం అడ్డంకి అయితే ఎన్నికల్లో పోటీచేసిన కోదండరాంను ఏరకంగా ఆమోదించారో ప్రజలకు గవర్నర్ వివరించాలన్నారు. రాష్ట్ర ప్రజలు ఇచ్చే జీతంతో గవర్నర్ పనిచేస్తున్నారని, రాజ్‌భవన్ నడుస్తున్నదన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని చెప్పారు.

## కేసీఆర్ అధ్యక్షతన బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ సమావేశం



హైదరాబాద్,

భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖరరావు అధ్యక్షతన బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ ప్రారంభమైంది. ఎర్రవెల్లిలోని ఫాంహౌస్‌లో జరుగుతున్న సమావేశంలో రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై ఎంపీలకు కేసీఆర్ దిశానిర్దేశం చేయనున్నారు. రాజ్యసభ, లోక్‌సభలో పార్టీ పార్లమెంటరీ నేతలు కే కేశవరావు, నామా నాగేశ్వరరావుతో పాటు రాజ్యసభ, లోక్‌సభ ఎంపీలు సమావేశానికి హాజరయ్యారు. సమావేశంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామా రావు, మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా.. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ఈ నెల 31న ప్రారంభం కానున్నాయి. ఫిబ్రవరి 9 వరకు కొనసాగుతాయి. వచ్చే లోక్‌సభల ఎన్నికల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం మధ్యంతర బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నది. 31న బడ్జెట్ సమావేశాలు ప్రారంభమవుతుండగా.. ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగిస్తారు. ఫిబ్రవరి 1న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మధ్యంతర బడ్జెట్‌ను ప్రవేశపెడుతారు.

## చిరంజీవికి మంత్రి కోమటిరెడ్డి అభినందనలు



వార్త 2లో

## కాళేశ్వరం ప్రాజెక్టు దర్యాప్తుపై సీబీఐ కీలక వ్యాఖ్యలు..




హైదరాబాద్,

కాళేశ్వరం ప్రాజెక్టు దర్యాప్తుపై సీబీఐ అధికారులు హైకోర్టులో కౌంటర్ దాఖలు చేశారు. కౌంటర్‌లో కీలక వ్యాఖ్యలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలోని అక్రమాలపై దర్యాప్తుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. హైకోర్టు, రాష్ట్ర ప్రభుత్వం గానీ ఆదేశిస్తే దర్యాప్తు చేస్తామని అధికారులు పేర్కొన్నారు. దర్యాప్తునకు అవసరమైన వనరులు, సౌకర్యాలు ప్రభుత్వం కల్పించాలన్నారు. అదనపు ఎస్పీ, ముగ్గురు డీఎస్పీలు, ఆరుగురు ఇన్స్‌పెక్టర్లు, 4గురు ఎస్ఐలతో పాటు సిబ్బంది కావాలన్నారు. సీబీఐ అధికారుల కౌంటర్‌ను పరిశీలించిన న్యాయస్థానం ఫిబ్రవరి 2న మరోసారి విచారణ చేస్తామని పేర్కొంటూ తదుపరి విచారణ ఆరోజుకు వాయిదా వేసింది.

## టీఎస్‌పీఎస్సీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన మహేందర్‌రెడ్డి

హైదరాబాద్,

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్‌గా మాజీ డీజీపీ మహేందర్‌రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనకు సెక్రెటరీ అనితా రామచంద్రన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సభ్యులుగా పాల్వాయి రజనీకుమారి, అనితారాజేంద్రతో మహేందర్‌రెడ్డి ప్రమాణం చేయించారు. రెండురోజుల కిందట టీఎస్‌పీఎస్సీ చైర్మన్‌గా నియమిస్తూ గవర్నర్ ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. కొత్తగా చైర్మన్ నియమితులైన మహేందర్‌రెడ్డి ఆ పదవిలో 11 నెలల పాటు కొనసాగనున్నారు.



## బీజేపి, కాంగ్రెస్ పార్టీలు ఒక్కటే



గవర్నర్ కోటా ఎమ్మెల్సీల భర్తీ గవర్నర్ తీరుపై మండిపడ్డ హరీష్ రావు

వార్త 2లో

## బెటలియన్ సమస్యలను పరిష్కరిస్తా

వార్త 8లో

## చాలా సంతోషంగా ఉంది...

### రేవంత్ ప్రభుత్వంపై జానారెడ్డి ప్రశంసలు



హైదరాబాద్,

రేవంత్ రెడ్డి సర్కార్ నెలరోజుల పాలను విజయవంతంగా పూర్తి చేసుకుని ముందుకు సాగుతోంది. ఈనెలరోజుల్లో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీలలో ఒకటైన మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని అమలులోకి తీసుకువచ్చింది. అలాగే మిగిలిన ఐదు గ్యారెంటీలను వీలైనంత త్వరగా ప్రజలకు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. ఇదిలా ఉండగా... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెల రోజుల పాలనపై కాంగ్రెస్ సీనియర్ నేత జానారెడ్డి ప్రశంసల జల్లు కురిపించారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. నెలరోజుల పాలన చూస్తుంటే.. సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వం.. ప్రజా పాలన ఒరవడితో ముందుకు వెళుతోందన్నారు. ఈ ప్రభుత్వం ప్రజల మధ్యన ఉందన్న భావన కల్పిస్తుందన్నారు. ఇదే ఒరవడిని కొనసాగించాలని.. మేధావులు, ప్రజాసంఘాల, పార్టీల సలహాలు.. సూచనలు తీసుకుంటూ ముందుకెళ్లాలని సూచించారు. రేవంత్ ప్రభుత్వం.. గత పరిస్థితులను వివరిస్తూ, సమస్యలు అధిగమించే ప్రయత్నం చేస్తుందన్నారు. ఇచ్చిన హామీలను నిలబెట్టుకునేందుకు రాత్రింబవళ్ళు ప్రభుత్వం కసరత్తు చేస్తోందన్నారు.

## వెంకయ్య, చిరులకు అభినందనలు



ఫోన్ చేసి అభినందించిన కిషన్ రెడ్డి

వార్త 2లో

# చిరంజీవికి మంత్రి కోమటిరెడ్డి అభినందనలు

**హైదరాబాద్,**

పద్మవిభూషణ్ అవార్డుకు ఎంపికైన మెగాస్టార్ చిరంజీవికి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పునాదిరాళ్లు నుంచి ప్రారంభమైన చిరంజీవి ప్రస్థానం రేపటి 'విశ్వంభర' వరకు కొనసాగుతున్న సినీ ప్రస్థానం అని కొనియాడారు. రక్తదానం, నేత్రదానంతో కోట్లాది మంది గుండెల్లో ఆయన చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. చిరంజీవికి తెలంగాణ ప్రభుత్వం తరపున మరోసారి శుభాకాంక్షలు తెలుపుతున్నానని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. రాజకీయాల్లో.. సినిమాల్లో.. ఇలా రెండు వేర్వేరు రంగాల్లో ఎలాంటి నేపథ్యమూ లేకుండా అతి సామాన్యులుగా ప్రస్థానాన్ని ప్రారంభించి, తమ స్వయంకృషితో, అద్భుత ప్రతిభతో అత్యున్నత స్థానాలకు ఎదిగిన ఇద్దరు అసామాన్యులైన తెలుగు తేజాలను పద్మవిభూషణ్ పురస్కారం వరించింది! వారిలో ఒకరు మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు కాగా.. మరొకరు తెలుగు చిత్రపరిశ్రమలో మెగాస్టార్‌గా వెలుగొందుతున్న చిరంజీవి. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని.. 2024కుగాను పద్మ పురస్కారాలను కేంద్ర ప్రభుత్వం గురువారం రాత్రి ప్రకటించింది.

# బిజెపి, కాంగ్రెస్ పార్టీలు ఒక్కటే

## గవర్నర్ కోటా ఎమ్మెల్సీల భర్తీ

## గవర్నర్ తీరుపై మండిపడ్డ హరీష్ రావు

**హైదరాబాద్,**

అధికార కాంగ్రెస్ పార్టీ, బీజేపీలపై మాజీ మంత్రి హరీష్‌రావు మరోసారి ఫైర్ అయ్యారు. ఎక్స్ వేదికగా ఇరు పార్టీలపై విరుచుకుపడ్డారు. గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకం వ్యవహారంపై స్పందిస్తూ.. కాంగ్రెస్, బీజేపీల రహస్యమైత్రి మరోసారి బయటపడిందన్నారు. గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకంలో రెండు పార్టీల మధ్య ఉన్న అవగాహన బట్టబయలు అయిందన్నారు. బీజేపీ ఎజెండాకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీకి మేలు చేసే విధంగా గవర్నర్ వ్యవహరిస్తున్నారని విమర్శించారు. రాజకీయ పార్టీల్లో కొనసాగుతున్నారనే కారణంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం సిఫారసు చేసిన అభ్యర్థులను ఎమ్మెల్సీలుగా నియమించడానికి ఈ గవర్నర్ నిరాకరించా రన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏకంగా ఓ రాజకీయ పార్టీ అధ్యక్షుడినే సిఫారసు చేస్తే గవర్నర్ ఆమోదించారన్నారు. ఇది ద్వంద్వ నీతి కాదా కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా గవర్నర్ వ్యవహరించడం కాదా ? గతంలో కూడా క్రీడా, సాంస్కృతిక , విద్యా సామాజిక , సేవ రంగాల్లో కృషి చేసిన వారిని బీఆర్ఎస్ ప్రభుత్వం ఎమ్మెల్సీలుగా సిఫారసు చేసింది. అప్పుడు కూడా గవర్నర్ రాజకీయ కారణాలతో వాటిని ఆమోదించలేదు. మరి ఇప్పుడు ఎందుకు ఆమోదించారని అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు.రాష్ట్రంలో కాంగ్రెస్ , బీజేపీ రెండు పార్టీలు ఒక్కటై బీఆర్ఎస్ పార్టీని అణగదొక్కాలని చూస్తున్నాయన్నారు. ఈ కుట్రలో గవర్నర్ స్వయంగా భాగస్వామి కావడం అత్యంత దురదృష్టకరమన్నారు. న్యాయ సూత్రాలు, రాజ్యాంగ సాంప్రదాయాలు అన్ని పార్టీలకు ఒకే రకంగా ఉండాలని.. కానీ బీఆర్ఎస్‌కు, కాంగ్రెస్‌కు తేడా చూపిస్తున్నారని హరీష్‌రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

# వెంకయ్య, చిరులకు అభినందనలు

## ఫోన్ చేసి అభినందించిన కిషన్ రెడ్డి

**హైదరాబాద్**

పద్మవిభూషణ్ అవార్డుకు ఎంపికైన మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు, మెగాస్టార్ చిరంజీవిలకు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే పద్మ అవార్డుకు ఎంపికైన తెలుగు రాష్ట్రాలకు చెందిన ప్రముఖులందరికీ ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. రాజకీయాల్లో.. సినిమాల్లో.. ఇలా రెండు వేర్వేరు రంగాల్లో ఎలాంటి నేపథ్యమూ లేకుండా అతి సామాన్యులుగా ప్రస్థానాన్ని ప్రారంభించి, తమ స్వయంకృషితో, అద్భుత ప్రతిభతో అత్యున్నత స్థానాలకు ఎదిగిన ఇద్దరు అసామాన్యులైన తెలుగు తేజాలను పద్మవిభూషణ్ పురస్కారం వరించింది! వారిలో ఒకరు మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు కాగా.. మరొకరు తెలుగు చిత్రపరిశ్రమలో మెగాస్టార్‌గా వెలుగొందుతున్న చిరంజీవి. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని.. 2024కుగాను పద్మ పురస్కారాలను కేంద్ర ప్రభుత్వం గురువారం రాత్రి ప్రకటించింది. విద్య, వైద్యం, సాహిత్యం, కళలు, సామాజిక సేవ.. ఇలా వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన 132 మంది ప్రముఖులకు ఈ పురస్కారాలను కేంద్రం పద్మ పురస్కారాలను ప్రకటించింది. మొత్తం 132 మందిలో ఐదుగురిని పద్మవిభూషణ్.. 17 మందినిపద్మభూషణ్, 110 మందిని పద్మశ్రీ పురస్కారాలు వరించాయి. బిహార్‌కు చెందిన శాంతిదేవి పాసవాన్, శివన్ పాసవాన్ ద్వయానికి కళల విభాగంలో ఒకటి.. కేరళకు చెందిన అశ్వతి తిరునల్ గౌరి, లక్ష్మీ బాయి తంపురట్టి ద్వయానికి సాహిత్యం, విద్య కేటగిరీలో ఒకటి చొప్పున పద్మశ్రీ పురస్కారాన్ని కేంద్రం ప్రకటించింది. మొత్తమ్మీద ఈ జాబితాలో 30 మంది మహిళలు ఉన్నారు.

# శిఖర స్కూల్లో ఘనంగా. గంతంత్ర దినోత్సవ వేడుకలు...

**మేడ్చల్,**

జాతీయ జెండాను ఆవిష్కరించిన సీనియర్ పాత్రికేయులు ఏంఇవి ప్రసాద్ రెడ్డి, ప్రిన్సిపల్ హేమలత..గణతంత్ర దినోత్సవ వేడుకలు..భౌరంపేటలోని శిఖర స్కూల్ లో జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీనియర్ పాత్రికేయులు, లైఫ్ టైమ్ అచీవ్మెంట్ అవార్డు గ్రహీత ఏంఇవి ప్రసాద్ రెడ్డి హాజరయ్యారు. పాఠశాల ప్రిన్సిపల్ హేమలత ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. స్వాతంత్ర్య సమర యోధులు వేషధారణలో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా. ప్రసాద్ రెడ్డి మట్లాడుతూ.74 ఏళ్లలో రాజ్యాంగ ప్రసాదించిన హక్కులను వినియోగించుకోవాలని అన్నారు. రాజ్యాంగాన్ని రచించిన అంబేడ్కర్ స్వేచ్ఛా, సమానత్వం, సౌభ్రాతృత్వం లాంటి సూత్రాలను చెప్పారు. ప్రిన్సిపల్ హేమలత మట్లాడుతూ.. భారతదేశానికి 1947లో బ్రిటిష్‌వారి నుండి స్వాతంత్ర్యం లభించిందని 1950 జనవరి 26 నుంచి భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిందన్నారు. దీంతో భారత్ ఒక సార్వభౌమ అధికారం కలిగిన గణతంత్ర దేశంగా గుర్తింపు పొందిందని చెప్పారు.



# రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా పాలన

**నిరంకుశ ప్రభుత్వాలకు తావులేదు**

**గత పదేళ్లలో రాజ్యాంగ విలువలకు తిలోదకాలు**

**ప్రస్తుత ప్రజాపాలనలో ప్రజలకు చేరువగా ప్రభుత్వం**

**పథకాల అమలు..హామీలు నెరవేర్చే క్రమంలో నిర్ణయాలు**

**టిపిపిఎస్సీ ప్రక్షాళనతో నిరుద్యోగులకు మంచి రోజులు**

**గణతంత్ర వేడుకల్లో గవర్నర్ కీలక వ్యాఖ్యలు**

**హైదరాబాద్**





గణతంత్ర దినోత్సవం సందర్భంగా తెలంగాణ గవర్నర్ తమిళి సై సౌందర రాజన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పిదాలను ఎత్తి చూపారు. 'పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలో రాజ్యాంగ విలువలు విధ్వంసానికి గురయ్యాయన్నారు. ప్రజా ప్రభుత్వంలో వాటిని నిర్మించుకుంటున్నాం. రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా పాలన సాగించినప్పుడే ప్రజాస్వామ్యం ఫరిడవిల్లుతుందన్నారు. సంక్షేమ, అభివృద్ధి ఫలాలు ప్రతి పేదవాడికి అందుతాయి. ఏకపక్ష నిర్ణయాలు, నియంత పోకడలు ప్రజాస్వామ్యానికి మంచిది కాదని వ్యాఖ్యానించారు. కొత్తగా ఏర్పడిన ప్రజా ప్రభుత్వం సమాజంలోని అన్ని వర్గాలకు స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు లభించాలనే లక్ష్యంతో పని చేస్తోందని' తమిళి సై సౌందర రాజన్ సందేశం ఇచ్చారు. గత పదేళ్లలో తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉంది. గవర్నర్ తమిళి సై సౌందర రాజన్, అప్పటి సీఎం కేసీఆర్ మధ్య పడలేదు. ఈ విషయాన్ని తన ప్రసంగంలో ప్రధానంగా ప్రస్తావించారు. పబ్లిక్ గార్డెన్‌లో జరిగిన వేడుకల్లో ఆమె జెండా ఆవిష్కరించి గౌరవవందనం స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నంగా పాలకులు వ్యవహరించిన సమయంలో ప్రజల తీర్పుల ద్వారా అధికారాన్ని నియంత్రించే శక్తి రాజ్యాంగం ఇచ్చింది. రాజ్యాంగ స్ఫూర్తితో, రాజ్యాంగం కల్పించిన హక్కుల ద్వారా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాం. తెలంగాణ రాష్ట్రంలో పాలన రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా జరినప్పుడు, ఆ పాలనకు చరమగీతం పాడే అవకాశం ప్రజలకు రాజ్యాంగం ఇచ్చిన హక్కు. గత 10 ఏళ్లలో పాలకులు రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నంగా, నియంతృత్వ ధోరణితో వ్యవహరించారు. అది సహించని తెలంగాణ సమాజం ఇటీవల జరిగిన ఎన్నికల్లో తమ తీర్పు ద్వారా బుద్ధి చెప్పింది. ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుంది. అహంకారం, నియంతృత్వం చెల్లదని ఈ తీర్పుతో స్పష్టమైంది. ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా కార్యాచరణ ప్రారంభమైంది. గత పాలకుల నిర్లక్ష్యంతో ఆర్థిక పరిస్థితి చిన్నాభిన్నంగా మారింది. వ్యవస్థలు గాడి తప్పియి. అన్నింటినీ సరిదిద్దుకుంటూ ముందుకు వెళుతున్నాం. ప్రజా ప్రభుత్వ తొలి ప్రాధాన్యత ప్రజా సంక్షేమమే. ప్రజల ఉద్యమ ఆకాంక్షలే ప్రభుత్వ ప్రాధాన్యం. ప్రతి అర్హుడికి సంక్షేమ ఫలాలు అందించడం ప్రభుత్వ బాధ్యతని గవర్నర్ అన్నారు. గత పదేళ్ల పాలకుల వైఫల్యంతో యువతకు ఉపాధి, ఉద్యోగాల విషయంలో నిర్లక్ష్యం జరిగింది. యువత విషయంలో గత ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరించింది. టీఎస్పీఎస్సీ ప్రక్షాళన పక్రియ జరుగుతోంది. పక్రియ పూర్తి కాగానే ప్రభుత్వ ఉద్యోగ ఖాళీల భర్తీ పక్రియ ప్రారంభం అవుతుంది. ఈ విషయంలో యువత ఎలాంటి అనుమానాలు, అపోహలకు గురికావద్దు. రైతుల విషయంలో తమ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంది. వరంగల్ డిక్లరేషన్ అమలుకు కార్యచరణతోపాటు, 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. రైతు భరోసా పథకాన్ని సంపూర్ణంగా అమలు చేయడానికి కసరత్తు జరుగుతోంది. ఇప్పటికే చిన్న సన్నకారు రైతుల ఖాతాలలో రైతు భరోసా నిధులు జమ చేయడం జరిగింది. రూ.2 లక్షల రుణమాఫీకి సంబంధించి బ్యాంకులతో సంప్రదింపులు జరుగుతున్నామని అన్నారు. గత ప్రభుత్వం ఏనాడు సామాన్య లకు అందుబాటులో లేదు. కష్టమొస్తే ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితి మొన్నటి వరకు ఉండేది. పేదల కన్నీళ్లు తుడిచే నాధుడు లేని పాలన గతంలో చూశాం. ఇప్పుడు రాష్ట్రంలో ప్రజాస్వామ్య పాలనలో ఉంది. ప్రజా సమస్యలు ఆలకించేందుకు మంత్రులు అందుబాటులో ఉన్నారు. సచివాలయంలోకి సామాన్యుడు వచ్చి ముఖ్యమంత్రిని, మంత్రులను కలిసి సమస్యలు చెప్పుకునే స్వేచ్ఛ వచ్చింది. తెలంగాణ ఆవిర్భావం తర్వాత తొలిసారి రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణమైన పాలన మొదలైంది. ప్రజల హక్కులను, స్వేచ్ఛను గౌరవించే పాలన తెలంగాణ రాష్ట్రంలో ఉందని చెప్పేందుకు గర్విస్తున్నాను. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో ప్రజా పాలన అడుగులు వేస్తోంది అని' తన గవర్నర్ తమిళి సై సౌందర రాజన్ ప్రసంగించారు. బిన్న జాతులు, మతాలు, కులాల సమాహారంగా ఉన్న దేశంలో అందరినీ ఐక్యం చేసి, భారతజాతిగా నిలబెట్టిన ఘనత మన రాజ్యాంగానికి దక్కుతుంది. అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి ఒక లిఖిత రాజ్యాంగం రాసుకుని 74 ఏళ్లు దిగ్విజయంగా ఆ రాజ్యాంగ మార్గదర్శకత్వంలో దేశం ముందుకు సాగడం నిజంగా ప్రతి భారతీయుడు గర్వించదగ్గ విషయం అన్నారు. ఏ ప్రభుత్వమైనా రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా పాలన సాగించినప్పుడే ప్రజాస్వామ్య, సంక్షేమ, అభివృద్ధి ఫలాలు ప్రతి పేదవాడికి అందుతాయి. ఏకపక్ష నిర్ణయాలు, నియంత పోకడలు ఎప్పుడూ ప్రజాస్వామ్యానికి శోభనివ్వవు. కొత్తగా ఏర్పడిన ప్రజా ప్రభుత్వం ఈ స్పృహతో పని మొదలు పెట్టింది. సమాజంలోని అన్నీ వర్గాలకు స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు దక్కాలన్న లక్ష్యంతో పని చేస్తోందని అన్నారు. ప్రజా ప్రభుత్వం కొలువుదీరిన క్షణం నుంచి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే కార్యాచరణ మొదలైంది. ఆరు గ్యారెంటీలలో రెండు గ్యారెంటీలు ఇప్పటికే అమలులోకి వచ్చిన విషయం మీకు తెలుసు. దీనిలో భాగంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకంలో ఇప్పటి వరకు 11 కోట్ల పైబడి మహిళా సోదరీ మణులు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని ఉపయోగించుకోవడం ఎంతో సంతోషకరం. మిగిలిన గ్యారెంటీలను వంద రోజుల్లో అమలు చేసి ప్రజల ముఖాల్లో ఆనందం చూడాలన్నది ప్రభుత్వ లక్ష్యం. గత పాలకుల నిర్వాకంతో ఆర్థిక పరిస్థితి చిన్నాభిన్నంగా మారినా, వ్యవస్థలు గాడి తప్పినా అన్నింటినీ సంస్కరించుకుంటూ, సరిదిద్దుకుంటూ ముందుకు వెళుతున్నాం. తెలంగాణ అభివృద్ధిలో ప్రపంచంతో పోటీ పడేలా, సంక్షేమంలో సరికొత్త అధ్యాయాన్ని లిఖించేలా రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పట్టుదలతో ముందుకు సాగుతోందన్నారు. ప్రజా ప్రభుత్వ తొలి ప్రాధాన్యత ప్రజా సంక్షేమమే. ప్రజల ఉద్యమ ఆకాంక్షలే ఈ ప్రభుత్వ ప్రాధాన్యాలు. ప్రతి అర్హుడికి సంక్షేమ ఫలాలు అందించడం ప్రభుత్వ బాధ్యత. అందుకే డిసెంబర్ 28 నుండి జనవరి 6 వరకు ప్రజల నుండి పథకాల కోసం దరఖాస్తులు స్వీకరించాం.ఈ కార్యక్రమంలో 1,25,84,383 దరఖాస్తులు ప్రభుత్వానికి అందాయి. వీటిలో ఐదు గ్యారెంటీలకు సంబంధించి 1,05,91,636 దరఖాస్తులు కాగా, ఇతర అభ్యర్థనలకు సంబంధించి 19,92,747 దరఖాస్తులు అందాయి. ఈ దరఖాస్తులను ప్రస్తుతం శాఖల వారిగా క్రోడీకరించి, కంప్యూటరీకరించి వాటి పరిష్కారానికి కార్యచరణ ప్రణాళిక రూపొందుతోందన్నారు. పెట్టుబడుల సాధన కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని బృందం దావోస్ లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సుకు హాజరు కావడం, గతంలో ఎన్నడూ లేని విధంగా రూ.40,232 కోట్ల మేర పెట్టుబడులకు సంబంధించి ఒప్పందాలు కుదుర్చుకోవడం తెలంగాణ పురోగమనానికి సంకేతం. ఈ సందర్భంగా ముఖ్యమంత్రిని, వారి బృందాన్ని అభినందిస్తున్నాను. ఈ ప్రయత్నం రాష్ట్రంలో పారిశ్రామిక వృద్ధికి... తద్వారా ఉపాధి అవకాశాల కల్పనకు ఉపకరిస్తుందని విశ్వసిస్తున్నాను. మహాత్మ జ్యోతి రావు పూలే ప్రజా భవన్ లో ప్రతి మంగళ, శుక్రవారాలు ప్రజావాణి పేరుతో ప్రజా సమస్యలు వినేందుకు మంత్రులు అందుబాటులో ఉంటున్నారు. సచివాలయంలో సామాన్యుడు సైతం వచ్చి ముఖ్యమంత్రిని, మంత్రులను కలిసి సమస్యలు చెప్పుకునే స్వేచ్ఛ వచ్చింది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో పేద, బడుగు, బలహీన వర్గాలు, గిజనులు, మైనారిటీ వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ప్రజా పాలన అడుగులు వేస్తోంది. ఇదే స్ఫూర్తితో ఇక ముందు కూడా పాలన సాగాలని, అభివృద్ధిలో తెలంగాణ అత్యున్నత శిఖరాలకు చేరాలని... సంక్షేమంతో ప్రజల జీవన ప్రమాణాలు పెరగాలని మనసారా కోరుకుంటున్నాను. అంటూ అంబేద్కర్ చెప్పిన కొటేషన్‌తో తన ప్రసంగాన్ని గవర్నర్ ముగించారు. పరేడ్ గ్రౌండ్స్‌లో కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమరవీరుల స్థూపానికి నివాళులర్పించారు.

# కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా బైక్ ర్యాలీ

**చిట్యాల**



కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ%శీ% అనుసరిస్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ శుక్రవారం సిపిఎం ఆధ్వర్యంలో చిట్యాల పట్టణ కేంద్రంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు జిట్ట నగేష్ మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు. కార్మిక చట్టాలను కాలరాసే మోడీ ప్రభుత్వం, ప్రజాస్వామ్య వ్యవస్థ ను అవహేళన చేసిందని అన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను కారుచౌకగా అమ్మి, అదానీ, అంబానీలకు బీజేపీ పెద్ద పీటవేస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వృత్తిదారుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్యలు, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఐతరాజు నర్సింహా, జిల్లా నాయకులు అరూరి శ్రీను, సిపిఎం మండల నాయకులు శీలా రాజయ్య, మెట్టు నర్సింహా, సీఐటీయూ జిల్లా నాయకులు చింతపల్లి బయ్యన్న, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు చెర్కు పెద్దులు, మెట్టు పరమేష్, ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, వివిధ ప్రజా సంఘాల నాయకులు బొబ్బలి సుధాకర్ రెడ్డి, గుడిసె లక్ష్మీనారాయణ, నకిరేకంటి రాములు, అక్కెనపల్లి నాగయ్య, ఐతరాజు పాల్గొన్నారు..

# మండల కేంద్రంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**చేర్యాల,జనవరి 26**



75వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని చేర్యాల మండల తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ రాజేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో మహబూబ్ అలీ, వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ సెక్రెటరీ జాతీయ జెండా ఎగురవేయగా, చేర్యాల పోలీస్ కార్యాలయంలో సిఐ సత్యనారాయణ రెడ్డి, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ రాజేంద్ర కుమార్ త్రివర్ణ పతాకాన్ని ఎగరవేశారు. అదేవిధంగా ఆప్కారి, విద్యుత్, ఐసిడిఎస్, ఐకెపి, ఎస్ టి ఓ, విద్యాశాఖ, తదితర కార్యాలయాల్లో ఆయా శాఖల సంబంధించిన అధికారులు మువ్వన్నెల జెండా పతాకాన్ని ఎగరవేశారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలోతోపాటు వివిధ పార్టీ కార్యాలయాల్లో, ఆయా కుల సంఘాల లో కూడా ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్, వైస్ ఎంపీపీ నవీన్ రెడ్డి, వియంసి మార్కెట్ చైర్మన్ సుంకరి మల్లేశం గౌడ్, వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ స్వరూప రాణి, వైస్ చైర్మన్ రాజీవ్ రెడ్డి, ఎస్సై దామోదర్,ఎంపీటీసీలు, మార్కెట్ డైరెక్టర్లు, కొమురవెల్లి ఆలయ డైరెక్టర్లు, కౌన్సిలర్లు, మరియు ఆయా పార్టీల ప్రజాప్రతినిధులు, నాయకులు, ఉపాధ్యాయులు, తదితరు ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులుగా బొప్పని యాదయ్య, ఏషమల్ల నాగయ్య ఎన్నిక:





**చిట్యాల**

టీఎస్ యుటిఎఫ్ చిట్యాల మండల నూతన అధ్యక్షుడిగా బొప్పనీ యాదయ్య, ప్రధాన కార్యదర్శిగా ఏషమల్ల నాగయ్యలు ఎన్నికయ్యారు. శుక్రవారం చిట్యాలలో నిర్వహించిన ఆ సంఘం మండల సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా రంగా రామలింగయ్య, వీసం స్వరూపారాణి, కోశాధికారిగా కుర్రే శ్రీనివాసు, మహాసభల ప్రతినిధులుగా దాసరి శ్రీరాములు, ఎన్ శ్రీధర్, అష్రఫ్ అలీ తోపాటు ఇతర కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు..

## ఉత్తమ ఆరోగ్య మిత్ర అవార్డు అందుకున్న జాల సత్యనారాయణ



నకిరేకల్ చిట్యాల మండలం, వట్టిమార్తి గ్రామానికి చెందిన జాల సత్యనారాయణ రామన్నపేట ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో రాజీవ్ ఆరోగ్య శ్రీ విభాగంలో విధులు నిర్వహిస్తున్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఆరోగ్య మిత్ర అవార్డు ను యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతు కె జెడంగే చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, అదనపు కలెక్టర్ ఏ. భాస్కర్, పలువురు ప్రముఖులు సత్యనారాయణ అభినందించారు.

# గద్వాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





**జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్**

ప్రజా గొంతుక గద్వాల టౌన్:

జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో 75వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ బి. ఎం .సంతోష్. శుక్రవారం జోగులాంబ గద్వాల్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో 75వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు.

అనంతరం పరేడ్ గ్రౌండ్లో జిల్లా ఎస్పీ రితిరాజ్ , జడ్పీ చైర్మన్ సరిత, అదనపు కలెక్టర్లు అపూర్వ చౌహాన్,చీర్ల శ్రీనివాసులు , ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, విజయుడు తో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా జిల్లా లో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రామాలు, సాధించిన ప్రగతి గురించి ప్రసంగించారు. భారతదేశం గణతంత్ర దేశముగా రూపుదిద్దుకునేందుకు కృషి చేసిన జాతిపిత మహాత్మాగాంధీ మొదలగు స్వాతంత్ర సమరయోధులకు, అమరవీరులకు భారత రాజ్యాంగము కోసం కృషి చేసిన రాజ్యంగవేత్తలకు జోహార్లు అర్పిస్తూ , తెలంగాణ రాష్ట్రములో కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేయనైనది. ఈ కొత్త ప్రభుత్వంలో ప్రజాపాలన పథకం (అభయ హస్తం) అమలు చేయుచున్నది. ఇది తెలంగాణ ప్రజలకు ఒక రకమైన పండుగ. తెలంగాణ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తుంది. ప్రజాపాలన పథకానికి దరఖాస్తు చేసుకున్న పేదలు లేదా పేదరికం కంటే దిగువన ఉన్న పౌరులు రాబోయే అన్ని పథకాల ప్రయోజనాలను పొందుతారు. సమాజంలోని అన్ని వర్గాలకు స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు దక్కాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే కార్యాచరణ. ఆరుగ్యారెంటీలలో రెండు గ్యారెంటీలు ఇప్పటికే అమలు చేయుచున్నది. ఇందులో భాగంగా మహాలక్ష్మి పథకం (మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం) 09-12-2023న ప్రారంభించగా ఇప్పటివరకు మన జిల్లాలో 4 లక్షల 21 వేల 291 మంది మహిళలు ఉచితంగా ప్రయాణించారు. అలాగే రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద వైద్య సహాయాన్ని 5 లక్షల నుండి 10 లక్షల రూపాయల వరకు పెంపు పథకంతో 620 మందికి వివిధ రకాల వైద్య సేవలు అందించాం. ఇందుకు గాను 1కోటి 35 లక్షల 65వేల రూపాయల వ్యయము చేయడము జరిగింది. ప్రజల చెంతకే ప్రభుత్వ యంత్రాంగం వెళ్లి ప్రభుత్వం ప్రకటించిన అభయహస్తం ఆరు గ్యారెంటీల పథకాలకు ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించేందుకు ప్రజా పాలన కార్యక్రమాన్ని 28 డిసెంబర్ 2024 నుండి 6 జనవరి 2024 వరకు ప్రజా పాలనలో భాగముగా జిల్లాలో స్వీకరించిన అభయహస్తం ఆరు గ్యారెంటీలైన మహాలక్ష్మి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, గృహ జ్యోతి, చేయూత మరియు యువ వికాసం పథకాల దరఖాస్తులను ప్రభుత్వం ఉచితంగా అందజేసింది. జిల్లాలో 1,72,371 అదయ హస్తం దరఖాస్తులను స్వీకరించడం జరిగినది. అట్టి దరఖాస్తులను ఆన్లైన్ లో నమోదు చేయనైనది. వ్యవసాయానికి నాణ్యమైన ఉచిత విద్యుత్ తో పాటు రైతుభరోసా పథకం అమలు చేయుచున్నది. జిల్లాలో ఇప్పటివరకు చిన్న సన్నకారు రైతులు 52,736 మందికి వారి బ్యాంకు ఖాతాలకు 21కోట్ల 23లక్షల రూపాయలు రైతు భరోసా నిధులు జమ చేయడం జరిగిందని తెలియచేస్తున్నాను. 2లక్షల రూపాయల రుణమాఫీకి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం బ్యాంకు అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నారు. ఒక పద్ధతి ప్రకారం ఆ ప్రక్రియ పూర్తి చేయడానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని, జిల్లా అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు ప్రగతిపై ఆయన సందేశం ఇచ్చారు.

జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖలలో పని చేసి ఉత్తమ సేవలందించిన జిల్లా అధికారులకు, ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేశారు.

బాల భవన్ విద్యార్థులచే థింసా నృత్యం పలువురుని అలరించింది. అదేవిదంగా సరస్వతి విద్యా మందిర్ విద్యార్థులచే భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి పై నృత్యా ప్రదర్శన ఆకట్టుకుంది. కే.జి.బి బాలికల ఉండవెల్లి విద్యార్థులచే పిరమిడ్స్ ప్రదర్శన , మార్షల్ ఆర్ట్స్ ప్రదర్శన, విద్యార్థులచే దేశభక్తి ఉట్టిపడేలా ప్రగతి విద్యాలయం విద్యార్థులు రంగేళీ నృత్యాన్ని ప్రదర్శించారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్ పి రవి, ఆర్డీవో చంద్రకళ , జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## తడ్కల్ లో 75వ గణతంత్ర వేడుకలు



కంగ్టి, జనవరి 26, ప్రజా గొంతుక న్యూస్ :-

సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిధిలోని తడ్కల్ గ్రామంలో శుక్రవారం ఉదయం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా 4వ అంగన్వాడి కేంద్రంలో ఎదుట జాతీయ జెండా టిచర్ సువర్ణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దేశం కోసం ఎందరో మహనీయుల పోరాట ఫలితమే స్వతంత్రం వచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రహీమొద్దీన్ , వెంకటేష్, సర్పంచ్ గడ్డపు మనోహర్,ఉప సర్పంచ్ సాజిద్, ఎంపిటిసి శ్రీకాంత్,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వై, మల్లారెడ్డి, మాజీ ఎంపిటిసి బాలప్ప, నాయకులు పెద్ద మల్లారెడ్డి, బ్రహ్మానంద రెడ్డి, గ్రామ ప్రజలు విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## టీఎస్ యుటిఎఫ్ సమావేశాలను విజయవంతం చేయండి..




ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు ...

తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా జిల్లా విస్తృత సమావేశాల పోస్టర్ , కరపత్రాలను స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుర్రంపోడు స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు యాదగిరి ఆవిష్కరించడం జరిగినది. ఈ సందర్భంగా గుర్రంపోడు యుటిఎఫ్ మండల అధ్యక్షులు కోదాటి మధుసూదన్ మాట్లాడుతూ ఈనెల 28న శాలిగౌరారం మండల కేంద్రంలోని సీఎంఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగే జిల్లా స్థాయి విస్తృత సమావేశాలలో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. పెండింగ్ లో ఉన్న డీఏలను వెంటనే ప్రకటించాలని, టెట్ తో సంబంధం లేకుండా ప్రమోషన్లు బదిలీలు చేపట్టాలని, 18 వేలకు పైగా ఉన్న ఉపాధ్యాయ ఖాళీలను త్వరగా భర్తీ చేయాలని, మండలానికి ఒక రెగ్యులర్ ఎంఈఓ ను నియమించి, పాఠశాలల పర్యవేక్షణను పెంచి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచురణాల కమిటీ సభ్యులు పుట్టల శ్యామ్ మండల ప్రధాన కార్యదర్శి భూతం సైదులు , చేపూరు ప్రధానోపాధ్యాయులు నరసింహ , సంజీవ , ఉపాధ్యాయులు మంగమ్మ, రామలింగమ్మ, జ్యోతి,శ్రీదేవి, అర్పణ పాల్గొన్నారు.

## పెద్దపులినాగారం హై స్కూల్ ని నేను దత్తత తీసుకుంటున్న కుండే వెంకటేష్



హైస్కూల్ ని ఒక బృందావనంగా మార్చుతా ఎంపీటీసీ కుండే వెంకటేష్

గ్రామ పెద్దలకు గౌరవ వందనం తెలిపిన విద్యార్థులు

ప్రజాగొంతుక //ప్రతినిధి// మహేశ్వరం

రంగారెడ్డిజిల్లా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా హై స్కూల్లో జరిగినటువంటి గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథులుగా గ్రామ పెద్దలు సర్పంచ్ బండారి లావణ్య లింగం ముదిరాజ్,ఉపసర్పంచ్ లతీఫ్ ఖాన్,వార్డు మెంబర్లు, గ్రామ ప్రజానీకం పాల్గొన్నారు గ్రామ పెద్దలు హై స్కూల్ లోకి రావడంతో విద్యార్థిని విద్యార్థులు గౌరవ వందనం తెలిపారు అలాగే నూతనంగా విచ్చేసినటువంటి వెంకటయ్య గౌడ్ ప్రధానోపాధ్యాయులకి ఘనంగా సన్మానించడం జరిగింది మరియు ఈ నెలాఖరుతో సర్పంచ్ పదవి ముగించడంతో గ్రామ సర్పంచ్ బండారి లావణ్య లింగం ముదిరాజ్ లను స్కూల్ యజమాన్యం సన్మానించడం జరిగింది మరియు ఎంపీటీసీ కుండే వెంకటేష్ నీ ఘనంగా సన్మానించడం జరిగింది అనంతరం గ్రామ పెద్దలు విజేతలుగా గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు ప్రైజులు అందజేయడం జరిగింది కుండే కుమార్ మాట్లాడుతూ మైక్ సెట్ హై స్కూల్ కి డొనేట్ చేస్తానని తెలియజేయడం జరిగింది స్కూల్ ప్రాంగణం మొత్తం ఈ ఒక్కగణతంత్ర దినోత్సవ వేడుకలు పెద్దపులి నాగారం గ్రామం స్కూల్లో ఒక పండుగ వాతావరణంగా మారింది ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు విద్యార్థులు వివిధ పార్టీ నాయకులు అందరూ పాల్గొనడం జరిగింది

## గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న పొంగులేటి



ప్రజా గొంతుక న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ప్రతినిధి

హైదరాబాద్ లోని పబ్లిక్ గార్డెన్స్ లో జరిగిన 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఖమ్మం జిల్లా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాష్ట్ర గవర్నర్ తమిళిసై జాతీయ జెండాను ఎగుర వేసి ప్రసంగించారు.అంగరంగ వైభవంగా జరిగిన ఈ వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులు, ఎమ్మెల్యేలు ,ఇతర ప్రజా ప్రతినిధులతో కలిసి పొంగులేటి హాజరయ్యారు.

## మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



ప్రజా గొంతుక ప్రతినిధి/ మహబూబ్నగర్:

75 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరించిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు జి. మధుసూధన్ రెడ్డి (జిఎంఆర్) . అనంతరం మీడియాతో డీసీసీ అధ్యక్షులు, దేవరకద్ర ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి నేటితో 75 ఏళ్లు అవుతున్న సందర్భంగా దేశ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు. రాజ్యాంగం ద్వారా సంపూర్ణ స్వేచ్ఛ, సమానత్వం, లౌకికతత్వం, న్యాయాన్ని పూర్తి స్థాయిలో ఒక హక్కుగా పొందడం జరిగిందని పేర్కొన్నారు. రాజ్యాంగ స్ఫూర్తి దెబ్బతినేలా ప్రస్తుతం కేంద్రంలో నరేంద్ర మోదీ పాలన ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు ఒబెదుల్లా కొత్వాల్ గారు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు వినోద్ కుమార్ , సంజీవ్ ముదిరాజ్ , సీనియర్ కాంగ్రెస్ నాయకులు న్ పి వెంకటేష్ , జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి. వసంత రాఘవేంద్ర రాజు , మీడియా సెల్ కన్వీనర్ బెనహర్ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ , జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు సాయి బాబా , జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఫయాజ్ , టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్ , ఎన్ ఎస్ సి ఐజిల్లా అధ్యక్షులు అవేజ్ మరియు వివిధ విభాగాల పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నిడమనూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



ప్రజా గొంతుక ప్రతినిధి షేక్ షాకిర్ నాగార్జున సాగర్ నియోజక వర్గం నిడమనూరు

నల్లగొండ జిల్లా నిడమనూరు మండలం నిడమనూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో సబ్ రిజిస్ట్రార్ అందుగుల విజయ్ కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో సబ్ రిజిస్ట్రార్ అందుగుల విజయకుమార్ మరియు కార్యాలయ సిబ్బంది మంగా నాయక్ లక్ష్మి ,రాజు,మరియు దస్తావేజు లేఖరులు షేక్ షాకిర్, యండి ఉస్మాన్ యం డి ,సాహెబ్ జాన్ నల్లగంతుల నాగరాజు,పాల్గొన్నారు

## జిల్లా స్థాయి గణతంత్ర వేడుకల్లో ఆకట్టుకున్న యోగా

ప్రజెంటేషన్ అందిస్తున్న ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్



మెదక్ ప్రజా గొంతుక న్యూస్

75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించు కొని నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో టేక్మాల్ మోడల్ స్కూల్ వ్యాయామ ఉపాధ్యాయులు నర్సింలు ఆధ్వర్యంలో నిర్వహించిన యోగాసనాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యార్థులు చేసిన విన్యాసాలను చూసి జిల్లా పాలనాధికారి రాజర్షి షా మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ విద్యార్థులను ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి రాధా కిషన్ మండల విద్యాధికారి నీలకంఠం మోడల్స్ కరుణాకర్ రెడ్డి ఒక ప్రకటన లో అభినందనలు తెలిపారు.

## ఎల్లంపేటలో జెండా ఆవిష్కారానికి హాజరైన ఎంపీపీ నర్సింగ్ రావు



ప్రజా గోంతుక న్యూస్ ప్రతినిధి:

కామారెడ్డి జిల్లా, మాచారెడ్డి మండలం, ఎల్లంపేట గ్రామంలో, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన 75 వ గణతంత్ర దినోత్సవం లో భాగంగా ముఖ్యఅతిథిగా మాచారెడ్డి ఎంపీపీ వర్యులు లోయపల్లి నర్సింగ్ రావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు వారికి ఘనంగా స్వాగతం పలికి స్టేజి మీదకి ఆహ్వానించారు, పాఠశాలలో విద్యార్థుల నృత్యాలతో, ఉపన్యాసాలతో అందరినీ ఆకట్టుకున్నారు. అలాగే ఆట పోటీలలో గెలిచిన వారికి, నర్సింగ్ రావు చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతులు అందజేశారు. 75 వ గణతంత్ర దినోత్సవం గూర్చి ప్రధానోపాధ్యాయులు ఉపన్యాసం ఇచ్చి, పాఠశాలకు సంబంధించిన రెండు సమస్యలను నర్సింగ్ రావుకు దృష్టికి తీసుకెళ్లగా, విద్యార్థులు కూర్చోవడానికి పాఠశాలలో సరిపడ బెంచీలు లేవని, ఆడపిల్లలకు మూత్రశాలలు ప్రస్తుతం ఉన్నవి కాకుండా, ఇంకా అదనంగా మరికొన్ని ఏర్పాటు చేయాలని కోరగా, వెంటనే నర్సింగ్ రావు స్పందించి పాఠశాలలకు సంబంధించిన బెంచీలకు తన స్వంత ఖర్చులతో లక్ష రూపాయలు తక్షణమే అందిస్తానని, బాలికలకు సంబంధించిన మూత్రశాలు ప్రభుత్వం చే వెంటనే మంజూరు చేయిస్తానని తెలియజేశారు... ఇట్టి కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎంపీడీవో ప్రమోద్ కుమార్ పాఠశాల ఉపాధ్యాయులు, ఎంపీటీసీ, వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచ్లు, వార్డ్ మెంబర్లు, పంచాయతీ సెక్రెటరీలు, గ్రామ పెద్దలు, ప్రజలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

ప్రజా గొంతుక ప్రతినిధి/ మహబూబ్నగర్
మహబూబ్ నగర్ జిల్లా ఎస్పీ కార్యాలయంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో జిల్లా ఉన్నతాధికారులు, స్థానిక ఎమ్మెల్యే, జడ్పీ చైర్మన్ తో కలసి పాల్గొని జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించిన దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి. మధుసూధన్ రెడ్డి (జిఎంఆర్)



## ఘనంగ గణతంత్ర దినోత్సవం



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

చౌటుప్పల్ మండలం నేలపట్ల ప్రాధమిక పాఠశాలలో 75 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి పాఠశాల పదానోపాద్యాయులు పి వెంకట్ రెడ్డి సర్పంచ్ వేణుగోపాల్ ఎంపిటిసి పారిజాత మోహన్ ఉపసర్పంచ్ అంబావి జి ప ఉ పా ప్ర గిరిధర్ బాబు మాజీ విద్యా కమిటీ ఛైర్మెన్ గంజి లింగేష్. బుట్టి బాలరాజు పాఠశాల ఉపాద్యాయులు ప్రసాద్ నిర్మలా దేవి మరియు విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.పాల్గొన్న వారందరూ.పాఠశాల ప్రగతికి విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన పట్ల విశేషంగాఆకర్షితులైనారు.గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీహెచ్ఎస్ తౌక్లాపూర్ పాఠశాల విద్యార్థులకు బహుమతుల ప్రదానం.



మాజీ సర్పంచ్ అలివేలు కృష్ణయ్య

ప్రజా గొంతుక ప్రతినిధి,డిండి:

డిండి మండలం తవక్లపూర్ గ్రామంలో జెడ్ పి హెచ్ ఎస్ ఉన్నత పాఠశాలలో గత సంవత్సరం పదవ తరగతిలో ప్రథమ ద్వితీయ స్థానాలలో నిలిచిన విద్యార్థులకు తవక్లపూర్ మాజీ సర్పంచ్ పొన్నగంటి అలివేలు కృష్ణయ్య 5000 రూపాయలు నగదు బహుమతితో పాటు మెమొంటోలు రిపబ్లిక్ దినోత్సవ వేడుకల సందర్భంగా బహుమతులు అందజేశారు.అనంతరం తవక్లపూర్ ఉన్నత పాఠశాల ఏర్పడి గత 20 సంవత్సరాల నుండి పదవ తరగతి విద్యార్థులకు వారి తండ్రిగారైన కీర్తిశేషులు పొన్నగంటి జంగయ్య పేరు మీద బహుమతులు అందించడం పట్ల పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామ పెద్దలు యువకులు కృష్ణయ్య ని అభినందించారుఈ కార్యక్రమంలోగ్రామ సర్పంచ్ అలివేలు ఉప సర్పంచ్ అనిత పాఠశాల హెచ్ఎం కే వెంకట్ రెడ్డి, డి రాజేందర్ రెడ్డి చైర్మన్ జక్కుల రమేష్, వెముల నారాయణరావు, నిరంజన్, మద్దెల వెంకటేష్ గోరటి జైపాల్, నయీమ్ పాష, కేతవత్ రవి, ఏలిమినేటీ రాజేష్, కిన్నెర విగ్గి, బన్నీ, డానియల్,తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు, ప్రజల సంక్షేమమే

# ధ్యేయంగా ముందుకు సాగాలి: జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





ప్రజాగొంతుక న్యూస్ /ములుగు/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.

ములుగు: 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ములుగు తంగేడి మైదానం లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పోలీస్ గౌరవ వందనం స్వీకరించి, జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి కలెక్టర్ ప్రసంగించారు.

అంతకుముందు పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి ప్రసంగించారు.గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా స్వాతంత్ర సమరయోధులు ఘనంగా సన్మానించారు. చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి. ఈ సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు కలెక్టర్ ప్రశంసా పత్రాలు బహూకరించారు. ఈ వేడుకల్లో జిల్లా ఎస్ పి షబరిష్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ పి. శ్రీజ, ఓ ఎస్ డి అశోక్ కుమార్, అదనపు కలెక్టర్ రెవిన్యూ డి. వేణు గోపాల్, అదనపు ఏ ఎస్పీ సదానందం, ఆర్ డి ఓ కే. సత్య పాల్ రెడ్డి, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ,ప్రభుత్వానికి మధ్య వారధి జర్నలిజం

- ప్రభుత్వ కార్యక్రమాలకు జర్నలిస్టులకు సమాచారం ఇవ్వకపోవడం శోచనీయం
- గణతంత్ర దినోత్సవాలలో మీడియాకు సమాచారం ఇవ్వడంలో అధికారులు విఫలం
- టీయూడబ్ల్యుజే (ఐ.జే.యూ) సంఘ నాయకులు కాట్రావత్ దశరథం నాయక్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



ప్రజలకు ప్రభుత్వానికి మీడియా వారధిగా పనిచేస్తుందని టీయూడబ్ల్యుజే (ఐ.జే.యూ) సంఘ నాయకులు కాట్రావత్ దశరథం నాయక్ అన్నారు. శుక్రవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ అధికారులు మీడియాకు సమాచారం ఇవ్వడంలో విఫలం అయ్యారని ఈ విషయాన్ని టియూడబ్ల్యుజే(ఐజేయు) సంఘం నుండి ఖండిస్తున్నామని అన్నారు.గత రెండు సంవ్సరాలుగా ప్రభుత్వ అధికారులు మీడియాకు సమాచారం ఇవ్వకపోగా వాట్స్అప్ గ్రూప్ కు మాత్రమే పరిమితం అయ్యారని టీయూడబ్ల్యుజే (ఐ.జే.యూ) సంఘ నాయకులు కాట్రావత్ దశరథం నాయక్ అన్నారు. కొత్తగా ఏర్పడిన ప్రభుత్వంలో అయిన అధికారుల తీరు మారీ ఇప్పటికైనా ప్రభుత్వ కార్యక్రమాలకు మీడియా మిత్రులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

## పాలకవర్గాలని సన్మానించిన ఎంపీపీ నర్సింగ్ రావు

ప్రజా గోంతుక న్యూస్ ప్రతినిధి:



కామారెడ్డి జిల్లా, మాచారెడ్డి మండలం, ఉమ్మడి ఎల్లంపేట, ఏడు గ్రామాలకు చెందిన ఎంపీటీసీ, సర్పంచులకు, ఉప సర్పంచులకు, వార్డు మెంబర్లకు, కోఆప్షన్ మెంబర్లకు ఎల్లంపేట గ్రామపంచాయతీ పరిధిలో ఎల్లంపేట గ్రామవాసి, మాచారెడ్డి ఎంపీపీ వర్యులు లోయపల్లి నర్సింగ్ రావు వీడ్కోలు కార్యక్రమం ఏర్పాటు చేయగా, పార్టీలకు అతీతంగా కాకుండా ఆహ్వానం మేరకు అందరూ విచ్చేసినటువంటి వారికి ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు, పాలకవర్గ సభ్యులందరూ ఐదు సంవత్సరాల ప్రజాసేవలను, పనులను గుర్తు చేసుకుంటూ అందరి ముందు పంచుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో భాగంగా లోయపల్లి నర్సింగరావు మాట్లాడుతూ ఎవ్వరైనా కానీ గ్రామాల విషయానికొస్తే రాబోయే పాలకవర్గానికైనా ఇప్పుడున్న పాలకవర్గ సభ్యులకైన పార్టీలకు అతీతంగా కాకుండా ఎల్లంపేట తమ గ్రామాల అభివృద్దే లక్ష్యంగా పెట్టుకొని అందరము కలిసికట్టుగా ముందుకు సాగుతూ ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలను ప్రజలకు చేకూరేలా పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు. ఉమ్మడి ఎల్లంపేట గ్రామ ప్రజల వలన నేను నాలుగుసార్లు ఎంపీపీగా చేసిన ఘనత నా ఉమ్మడి ఎల్లంపేట గ్రామ ప్రజలందరూ ఇచ్చిన బిక్ష లాంటిదని కొనియాడారు, ఎల్లంపేట గ్రామస్తులను నేను ఎప్పుడు మర్చిపోను అని, ఎల్లప్పుడూ గ్రామ ప్రజలందరికీ నాకు పదవి ఉన్నా లేకున్నా ప్రజాసేవ కోసం కట్టుబడి ఉంటానని, ఎవ్వరికి ఎలాంటి ఆపదలు వచ్చిన నేను మీ వెంట నడుస్తానని తెలిపారు. ఎల్లంపేట ఫంక్షన్ హాల్ చుట్టూ ఉన్న పకృతి వనం నా కోసం కాదని గ్రామ ప్రజల కోసమే ఏర్పాటు చేశానని చెప్తూ ఆ పకృతి వనం గ్రామస్తులకు ఇస్తానని చెప్పారు. గ్రామ పంచాయతీ పాలకవర్గాలకి, పంచాయతీ సెక్రెటరీలు పోడు భూముల సర్వే విషయంలో చాలా కృషి చేశారని వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో మాచారెడ్డి ఇంచార్జ్ ఎంపీడీవో ప్రమోధ్ కుమార్, ఎంపిటిసి లవుడియా రేణ చంద్రు నాయక్, ఏడు గ్రామపంచాయతీల సర్పంచ్లు, ఉప సర్పంచ్లు, వార్డ్ మెంబర్లు, కోఆప్షన్ నెంబర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మహబూబ్ నగర్ బిజెపి కార్యాలయంలో గణతంత్ర వేడుకలు



ప్రజా గొంతుక ప్రతినిధి/ మహబూబ్నగర్:

మహబూబ్ నగర్ జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన 75వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొన్న బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి జెండా ఆవిష్కరించారు.

తిరంగా యాత్ర బైక్ ర్యాలీను జెండా ఊపి ప్రారంభించిన బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ .

## ఆర్.ఓ.బి పై ఓవర్ వర్క్ స్పీడ్ పెంచాలని అధికారులకు కాంట్రాక్టులకు ఆదేశాలు







చెన్నూర్.ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి

ప్రజా గొంతుక న్యూస్:

రామకృష్ణాపూర్. శుక్రవారం ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి క్యాతన్ పల్లి మున్సిపాలిటీ గద్దెరగడి, సాయి కుటీర్, బి జోన్ ప్రాంతాలలో పర్యటించి. రోడ్లు డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించినారు అనంతరం నూతనంగా నిర్మిస్తున్న రైల్వే.పై ఓవర్ బ్రిడ్జి పనులను పరిశీలించి.భూ నిర్వాసితులకు రెండు మూడు రోజుల్లో పరిహారం క్లియర్ చేయాలని అధికారులను ఆదేశించినారు.మిషన్లు, మ్యాన్ పవర్ ఎక్కువ పెట్టి పై ఓవర్ వర్క్ స్పీడ్ చేయాలని కాంట్రాక్టర్ కి సకాలంలో అభివృద్ధి పనులు పూర్తి చేయాలని లేకుంటే ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకుంటామని అధికారులు, కాంట్రాక్టర్ల ను హెచ్చరించినారు ఈ కార్యక్రమంలో మున్సిపాల్ కమిషనర్ వెంకట్ నారాయణ కాంగ్రెస్ నాయకులు అబ్దుల్.అజిద్ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## రెపరెపలాడుతున్న మువ్వన్నెల జెండా



ఎ.ఎన్.ఏం మంగ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఊరూవాడా మువ్వన్నెల జెండా రెపరెపలాడుతోంది. రేణుక నగర్ బస్తి దావఖానలో జాతీయ జెండాను వినాయక నగర్ యుపిహెచ్సి ఎ.ఎన్.ఏం మంగ ఆవిష్కరించారు. భవాని నగర్ లో రోడ్డ కిష్టయ్య విజయలక్ష్మి ఫౌండేషన్ కార్యాలయంలో చైర్ పర్సన్ రోడ్డ అజయ్ కుమార్ జెండాను ఎగరవేశారు. అలాగే గాంధీనగర్ సబ్ సెంటర్ కేంద్రం వద్ద జాతీయ పతాకాన్ని ఎ.ఎన్.ఏం ప్రేమ ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు సరిత,ఝాన్సీ,జ్యోతి,స్వరూప, యాకలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## గోవింద్ పార్థీవవదేహానికి నివాళులు అర్పించిన ఐఎన్టియుసి అధ్యక్షుడు అన్వరుద్దీన్

ప్రజా గొంతుక ప్రతినిధి షేక్ షాకిర్
హాలియా మున్సిపాలిటీ



నల్లగొండ జిల్లా అనుముల హాలియా పట్టణంలో నాలుగు చక్రాల తోపుడుబండి పై పండ్ల వ్యాపారం నిర్వహించే గోవింద్ నిన్న రాత్రి పూట గుండె పోటుతో మృతి చెందడం జరిగింది. గోవింద్ స్వగ్రామం గుర్రంపోడు మండలం నడికూడ మృతుడి స్వగ్రామంలో భౌతికకాయానికి నివాళులు అర్పించిన నియోజకవర్గ ఐఎన్టియుసి అధ్యక్షుడు అన్వరుద్దీన్ షేక్ ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు చెన్న కృష్ణ,చాంద్ పాషా,కోటి,యూసుఫ్, ముస్తఫా,బాషా, సైదా,శివలీల, జానిమియా, సతీష్, చారి,మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

ప్రజాగొంతుక ప్రతినిధి షేక్ షాకీర్ హాలియా మున్సిపాలిటీ



స్థానిక కృష్ణవేణి హై స్కూల్ నందు 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు విద్యార్థులు స్వాతంత్ర సమర యోధుల వేషధారణలో వచ్చి అలరించారు ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆటల పాటలతో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఇచ్చిన నృత్య ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల డైరెక్టర్ నిమ్మల లక్ష్మారెడ్డి కృష్ణవేణి పాఠశాలల డైరెక్టర్లు శ్రీనివాసరెడ్డి రఘువీరా చారి పాల్గొన్నారు ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ నిమ్మల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగం అందించిన ఫలాలను రేపటి పౌరులుగా అందరూ విద్యార్థులు అందుకోవాలని ఆకర్షించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

## ధన్బాద్ కాలనీలో ఘనంగా గణతంత్ర వేడుకలు



ప్రజా గొంతుక న్యూస్/ జనవరి 26/ :

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చుంచుపల్లి మండలం ధన్బాద్ పంచాయతీలోని ధన్బాద్ కాలనీలో 75వ గణతంత్ర వేడుకలు సందర్భంగా సింగరేణి కాలరీస్ రిటైర్డ్ ఎంప్లాయ్, సీనియర్ సిటిజన్, కంచి సుందర్ రావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. గణతంత్ర వేడుకల సందర్భంగా స్థానిక పాఠశాల విద్యార్థులు స్థానిక కాంగ్రెస్ కార్యకర్తలు కలిసి వందేమాతరం అనే దేశభక్తి పాటను ఆలపించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు స్వర్ణ సునీల్ ,బైబెల్లి శంకర్, అచ్చ నాగరాజు ,బైబెల్లి సూరి, రెడ్డి ఈశ్వర్ ,పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగంలోని విలువలు హక్కుల కోసం పాటుపడాలి.

మురిసిన మువ్వన్నెల జెండా.
ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో
గణతంత్ర వేడుకలు.

షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి:



75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం షాద్ నగర్ డివిజన్ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఇందులో భాగంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రవీందర్ నాయక్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరణ చేశారు.ముందుగా నియోజకవర్గం ప్రజలకు, రైతులకు,పోలీసులకు,కర్షకులకు, విద్యార్థులకు,గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ... స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుని వారి ఆదర్శాలకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు.భారత రాజ్యాంగంలోని విలువలు హక్కుల కోసం పాటుపడాలన్నారు.స్వాతంత్ర్యం కోసం మన జాతీయ పోరాటానికి స్ఫూర్తి ఇచ్చిన సత్యం,అహింస,శాంతి,సంఘీభావం,సార్వత్రిక సౌభ్రాతృత్వం యొక్క గొప్ప ఆదర్శాలకు తిరిగి అంకితం చేసే రోజుగా గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నారన్నారు.దేశ భద్రత కోసం అహర్నిశలు పోరాటం చేస్తున్న మన ఆర్మీ జవాన్లను,సైనికులకు జీవితాంతం రుణపడి ఉండాలని,వారి క్షేమమే మన రక్షణ అని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలకు గుర్తింపుగా కలెక్టర్ చేతుల మీదుగాప్రశంసా పత్రాలు



ప్రజా గొంతుక గద్వాల టౌన్:

దినోత్సవ సందర్భంగా వారు అందజేసిన ఉత్తమ సేవలకు గుర్తింపుగా విద్యాశాఖ తరఫున జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్ చేతుల మీదుగా ఆరుగురు ప్రశంసా పత్రాలను అందుకున్నారు. ఈ ప్రశంసా పత్రాలను అందుకున్న వారిలో మండల విద్యాధికారి సురేష్, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు నరేష్, ప్రతాప్ రెడ్డి, విష్ణువర్ధన్, జిల్లా సెక్టోరల్ అధికారి శాంతిరాజు, ఏపీఓ శ్రీనివాసులు ఉన్నారు. ఈ ప్రశంసా పత్రాలను అందుకున్న వారికి , జిల్లా విద్యాశాఖ, వివిధ మండల కేంద్ర సి ఆర్ పి లు,వివిధ ఉపాధ్యాయ సంఘాలు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు శుభాకాంక్షలు తెలియచేశారు.

## మంచిర్యాల జిల్లాలో ఘనంగా గణతంత్ర దినోత్సవం

మంచిర్యాల జిల్లా ప్రజా గొంతుక న్యూస్



శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని జిల్లాలో వివిధ కార్యాలయాల పార్టీ ఆఫీసులలో జాతీయ జెండాలు ఎగురవేసినారు చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి విద్యార్థులతో కలిసి జైపూర్ మండలంలో జాతీయ జెండాను.ఆవిష్కరించినారు డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్సాగర్ రావు తన నివాసంలో టిఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు బాల్క సుమన్ మాజీ ఎమ్మెల్యే నడిపల్లి దివాకర్ రావు రామకృష్ణాపూర్ కాంగ్రెస్ కార్యాలయంలో ఐఎన్టీయూసీ నాయకులు కాంగ్రెస్ నాయకులు సిపిఐ కార్యాలయంలో టిఆర్ఎస్ కార్యాలయం.మున్సిపాలిటీ కార్యాలయంలో కమిషనర్ వెంకటనారాయణ చైర్మన్ జంగం కల వివిధ పాఠశాలల్లో ప్రిన్సిపాల్ విద్యార్థులతో కలిసి జెండాను రామకృష్ణాపూర్ మంచిర్యాల పోలీస్ స్టేషన్లో హౌస్ ఆఫీసర్స్ ఎమ్మార్వో కార్యాలయంలో తాసిల్దార్ జాతీయ జెండాను ఎగురవేసి జాతీయతను చాటుకున్నారు.

## ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన మంత్రి వర్యులు సీతక్క.





ప్రజాగొంతుక న్యూస్/ ములుగు/
ప్రతినిధి:కె అనిల్ కుమార్.

ములుగు జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 75 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్క మాట్లాడుతూదేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన స్వాతంత్ర్య సమరయోధులను, త్యాగమూర్తులను స్మరిస్తూ సెల్యూట్ చేసే రోజు కూడా ఇదే. అమర వీరుల త్యాగాలను గుర్తుతెచ్చుకుంటూ మన గుండెల్లో నిండిన దేశభక్తిని చాటుతూ, సగర్వంగా మన భరతమాతకు వందనాలు తెలుపుకుందాం అని ప్రతిష్టాత్మకంగా ప్రజాపాలన కార్యక్రమం నూతన ప్రభుత్వం పారదర్శక పాలన అందించడానికి, మన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. సమాజంలోని అన్ని వర్గాలకు స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు దక్కాలనేదే ప్రభుత్వ లక్ష్యం. ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం 2023 డిసెంబర్ 28వ తేదీ నుండి 2024 జనవరి 6వ తేదీ వరకు, 8 రోజుల పాటు నిర్వహించింది.రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలలో రెండు గ్యారెంటీలను ఇప్పటికే పకడ్బందీగా అమలు చేస్తుంది. ప్రజాపాలన కార్యక్రమం ద్వారా మిగతా పథకాల్కెన రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి, చేయూత పథకాల కోసం ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించి అర్హుల్కెన ప్రజల నుండి 2 లక్షల 50 వేల 367 దరఖాస్తులను స్వీకరించడం జరిగింది. ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను ఆన్‌ల్కెన్‌లో నమోదు చేయడం జరిగింది.మహిళలకు మహాలక్ష్మి పథకం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే కార్యాచరణతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుంది. మహిళా సంక్షేమంలో భాగంగా మహాలక్ష్మి పథకం ద్వారా రాష్ట్రంలోని మహిళలు, బాలికలు, ట్రాన్స్‌జెండర్లు రాష్ట్రంలోని ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఆర్.టీ.సీ.బస్సుల్లో జీరో టికెట్ ఆధారంగా ఉచితంగా ప్రయాణించేందుకు 2023 డిసెంబర్ 9న మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించడం జరిగింది అని, మిగితా సంక్షేమ పథకాలు త్వరలోనే అమలు చేస్తామని మంత్రి అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, గొల్లపల్లి రాజేందర్ గౌడ్, వంగ రవి యాదవ్, ములుగు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ చాంద్ పాషా, బానోత్ రవిచందర్, రియాజ్ మిర్జా, కంబాల రవి, జిల్లా,మండల, గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చదువుతోనే మహనీయులు అంబేద్కర్ పూలే కన్న కలలకు సాకారం..!

– జిల్లా పరిషత్ చైర్మన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి

కంగ్టి, జనవరి 26, ప్రజా గొంతుక న్యూస్ :-



మహనీయుల లక్ష్యాలు ఆశయాలతో కుడిన క్యాలెండర్ %ఖ%ూా% తీసుకురావడం అభినందనీయం

వివక్ష లేని సమాజం కోసం మహనీయులు అంబేద్కర్ పూలే ఎంతో కృషి చేశారని అటువంటి సమాజాన్ని నిర్మిద్దాం, చదువుతోనే మహనీయుల కలలు సాకారం అవుతాయని కెవిపిఎస్ క్యాలెండర్ ఆవిష్కరణలో సంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి గారు అన్నారు.కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) మహనీయుల 2024 క్యాలెండర్ ను శుక్రవారం నాడు జెడ్పి చాంబర్లో జడ్పీ చైర్మన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి గారు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మంజు శ్రీ జైపాల్ రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు అయినా సమాజంలో ఇంకా వివక్ష అసమానతలు కొనసాగుతున్నాయని అన్నారు. వివక్ష అసమానతలు లేనటువంటి సమాజం కోసం అంబేద్కర్ పూలే ఎందరో మహనీయులు కృషి చేశారని అన్నారు వారి త్యాగాల ఫలితమే ఈరోజు సమాజంలో మార్పులు జరిగాయని అన్నారు.చదువుతూనే అసమానతో పోతాయని అభివృద్ధి వైపు పోతామని అన్నారు మహనీయులు అంబేద్కర్ పూలే బాటలో యువకులు ముందుండి నడవాలని అన్నారు. మహనీయుల లక్ష్యాలు ఆశయాలను ప్రతిబింబించే విధంగా వారి చిత్రపటాలు నినాదాలతో కెవిపిఎస్ టాలెంట్ తీసుకురావడం అభినందనీయమని, క్యాలెండర్ లో ఉన్న మహనీయుల చిత్రపటాలను చూసినప్పుడు స్ఫూర్తిని కలిగిస్తాయని అన్నారు.కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ మాట్లాడుతూ ఆత్మగౌరవం సమానత్వం కుల నిర్మూలన లక్ష్యాలతో మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ సమాజంలో నెలకొన్న అంటరానితనం వివక్ష కు కెవివ్యతిరేకంగా కెవిపిఎస్ పోరాడుతుందని అన్నారు. కుల నిర్మూలన జరగాలంటే కులాలు మతాలకతీతంగా అందరూ కృషి చేయాలని అన్నారు. క్యాలెండర్ తీసుకురావడానికి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెల్పుతున్నాం అన్నారు.ఈ సమావేశంలో గెజిటెడ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ వైద్యనాథ్ న్యాయవాది దర్శన్,దళిత సీనియర్ నాయకులు నాగన్న, అంబేద్కర్ స్టడీ సర్కిల్ నాయకులు కోటయ్య, టీఎన్జీవో నాయకులు సురేష్, సంతోష్, జర్నలిస్ట్ మేకల కృష్ణ, బీసీ సంఘం నాయకులు అఖిల్ ఏపిఎం వెంకట్, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు అశోక్ జిల్లా ఉపాధ్యక్షులు శివకుమార్ యువ న్యాయవాది సుభాష్ రత్నాకర్, జిల్లా కమిటీ సభ్యులు దాస్,గంగారం, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రమేష్, నాయకులు శ్రీనివాస్, సుమన్, రవి కిరణ్, ప్రవీణ్ నర్సింలు, ఎస్థేరరాణి, మౌనిక పాల్గొన్నారు.

## కొత్తగూడెం ఏరియాలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్/ జనవరి 26/ :



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సింగరేణి కాలరీస్ కొత్తగూడెం ఏరియా 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని 2024 జనవరి 26 శనివారం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ వారి కార్యాలయములో , జనరల్ మేనేజర్, ఉదయం 9.00గంటలకు జాతీయ పతాకావిస్కరణ గావించారు.

అనంతరం కొత్తగూడెం ఏరియా ప్రధాన గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగముగా ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్స్ రుద్రంపూర్ లో జాతీయ పతాకావిస్కరణ అనంతరం ఎస్%ఉ%పిసి మరియు ప్రైవేట్ సెక్యూరిటి గార్డ్స్ వివిధ పాట శాలల విద్యార్థుల కవాతును ముఖ్య అతిది ఎం. షాలేం రాజు, జనరల్ మేనేజర్, కొత్తగూడెం ఏరియా స్వీకరించారు. ముఖ్య అతిది ఎం. షాలేం రాజు ఉద్యోగులను అందరినీ ఉద్దేశించి తమ సందేశాన్ని ఇచ్చినారు. అనంతరం కొత్తగూడెం ఏరియా లో వివిధ గనుల్లో నుండి ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక కాబడిన 06 మంది ఉద్యోగులను వారి కుటుంబ సభ్యులను సన్మానించారు. అలాగే ఎస్%ఉ%పిసి డిపార్ట్మెంట్ వారికి కమండేషన్ సర్టిఫికేట్లను మరియు ప్రశంసా పత్రాలను అందజేసినారు. తదుపరి పాటశాలల విద్యార్థి విద్యార్థులతో దేశ భక్తికి సంభధించిన వివిధ సంస్కృతిక కార్యక్రమాలను మరియు పిరమిడ్ ఫార్మేషన్ లను ప్రదర్శించి ఆహుతులందరిని అలరించినారు. చివరిగా పాటశాలల ప్రధానోపాధ్యాలు మరియు ఈ వేడుకలను విజయాల్లో బాగస్థులైన సంభాధిత డిపార్ట్మెంట్ వారిని మెమొంటో లను బహుకరించినారు. చివరగా శ్రీ ఎం. శ్రావణ్ కుమార్, డిప్యూటీ పర్సనల్ మేనేజర్, వందన సమర్పణతో ఈ కార్యక్రమము ముగిసినది.

ఈ కార్యక్రమములో శ్రీ ఎం. షాలేం రాజు, జనరల్ మేనేజర్, కొత్తగూడెం ఏరియా, సింగరేణి సేవా సమితి అధ్యక్షురాలు శ్రీమతి జి. మధురవాణి షాలేం రాజు, ఎస్.ఓ. టు జి.ఎం. జివి. కోటి రెడ్డి, ఏరియా ఇంజినీర్ వి. దుర్గా ప్రసాద్, పద్మావతి ఖని ఏజెంట్ బి. రవీందర్, పర్సనల్ మేనేజర్, బి. శివ కేశవ రావు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ ఎం. వేంకటేశ్వర రావు, డివై ఎస్ఈ (సివిల్) అచ్చుతరామయ్య, పద్మావతి ఖని మేనేజర్ పాలడుగు శ్రీనివాస్, జికెఓసి మేనేజర్ మురళి, ఏరియా సెక్యూరిటి ఆఫీసర్ రమణ రెడ్డి, ఏరియా వర్క్ షాప్ ఈఈ (ఈ %ఉ%ఎం) అనిల్, సీనియర్ పి.ఓ. పర్సనల్ మజ్జి మురళి ఇతర అధికారులు, ఉద్యోగులు మరియు పర్సనల్ డిపార్ట్మెంట్ సిబ్బంధి పాల్గొన్నారు.

## శ్రీ కాకతీయ టాలెంట్ స్కూల్ లో ఘనతంత్ర వేడుకలు

షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి:



**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని భాగ్యనగర్ కాలనీలో గల శ్రీ కాకతీయ టాలెంట్ స్కూల్ ప్రిన్సిపాల్ స్వాతి రెడ్డి అధ్యర్యంలో 75 ఘనతంత్ర వేడుకలు ఘనంగా జరిపారు.స్కూల్ విద్యార్థులు వివిధ రకాల పోటీలలో ( డ్రాయింగ్, స్పీచ్, తదితర) లో పాల్గొని బహుమతులు గెలుపొందారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్కూల్ గౌరవ అధ్యక్షులు డా. రంగనాథం రిటైర్డ్ హెడ్ మాస్టర్, గౌరవ సలహాదారులు సింగారం శ్రీనివాస్ హాజీపల్లి మాజీ సర్పంచ్, టీవీ రంగయ్య సెన్సార్డ్ బోర్డు సభ్యులు తదితరులు పాల్గొని గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఇందులో స్కూల్ చిన్నారులు వివిధ స్వతంత్ర సమరయోధుల వేషాలలో ఆకట్టుకున్నారు.ఇందులో స్కూల్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.**

# లిమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవం



జాతీయ జెండా ఎగురవేసిన లిమ్స్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రామ్ రాజ్

ప్రజా గొంతుక :రంగా రెడ్డి జిల్లా బ్యూరో, ఆర్ ఆర్ గౌడ్

ప్రపంచ స్థాయిలో భారతదేశం గుర్తింపు గౌరవం పొందడం వెనుక రాజ్యాంగ వ్యవస్థను ఏర్పాటుచేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, గాంధీజీల కృషి మరవకూడదని వారి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ పునరంకితమై పని చేయాలని డాక్టర్ రామ్ రాజ్ కోరారు. 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా శంషాబాద్ పట్టణంలోని లిమ్స్ లో నిర్వహించిన వేడుకలలో లీమ్స్ డాక్టర్ ఎండి రామ్ రాజ్ ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్నిఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వివిధ మతాల, వర్గాల, కులాల వారు ఐక్యతతో గౌరవించేది మన రాజ్యాంగాన్ని అని రాజ్యాంగానికి లోబడి ప్రతి ఒక్కరూ



పనిచేస్తారని అన్నారు. భారతదేశానికి ప్రపంచ స్థాయిలో గుర్తింపు గౌరవం మన రాజ్యాంగానికి ఉందని అటువంటి వ్యవస్థను ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, గాంధీజీల కృషి మరవకూడదని వారి ఆశయాల సాధన కోసం పునరంకితమై ప్రతి ఒక్కరూ పనిచేయాలని ఆయన కోరారు. తెలంగాణ ప్రాంత విముక్తి కోసం పోరాడి బలిదానాలు చేసుకున్న వారి త్యాగాలు మరువకూడదని వారి స్ఫూర్తితో వారి త్యాగాలు గుర్తు చేసుకుంటూ రాజ్యాంగం ద్వారా సంక్రమించిన హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని. హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రామ్ రాజ్ .ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాల క్రితం ప్రారంభించిన లిమ్స్ హాస్పిటల్ పేద ప్రజలకు ఆరోగ్యం అందించాలని కృత నిశ్చయంతో ఈ హాస్పిటల్ నెలకొల్పాను. హాస్పిటల్ ప్రారంభించినప్పటి నుంచి పేద ప్రజలకు ఆరోగ్యము దేంగా తక్కువ ఖర్చులో వారికి వైద్యం అందించడం జరుగుతుంది. శంషాబాద్ షాద్ నగర్, ఇబ్రహీంపట్నం, ఈ ప్రాంతాలలో లిమ్స్ హాస్పిటల్లో ప్రారంభించి గ్రామీణ ప్రజలకు ఉచిత వైద్యము హెల్త్ క్యాంప్ల ద్వారా వారికి సేవ చేస్తున్నాము. ప్రతి ఒక్కరికి సేవ చేయడం అనే భాగ్యంతో ఆరోగ్యమే మహాభాగ్యం అన్న విధంగా పేద ప్రజలకు వైద్యం అందిస్తున్నాము. లీమ్స్ హాస్పిటల్ డాక్టర్స్ కు మరియు లిమ్స్ హాస్పిటల్ లో పనిచేస్తున్న వారందరికీ 75వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేచారు. కార్యక్రమంలో డాక్టర్ గౌవర్ధ డాక్టర్ ప్రవీణ్ డాక్టర్ అను రాధాడాక్టర్ మౌనిక హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరికల్ కి పూర్వ విద్యార్థుల ప్రోత్సాహకం



2006-2007 సంవత్సర పదవ తరగతి బ్యాచ్

**ప్రజాగొంతుక,చౌడాపూర్:**

గణతంత్ర దినోత్సవ సందర్భంగా జడ్పీహెచ్ఎస్ మరికల్ పాఠశాల పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాల కోసం తమ వంతు సహాయ సహకారంగా పాఠశాలకు టేబుల్ మరియు కుర్చీలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ తాము చదువుకున్న పాఠశాలకు తమ వంతు సహాయ సహకారాలు అందించడానికి 2006-2007 సంవత్సరపు పూర్వ విద్యార్థులం ఎప్పుడు ముందు ఉంటామని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో నరేష్,మల్లికార్జున్,మహబూబ్,బాలరాజు,అనిల్,పాండు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ పి డి సి ఎల్ లో భార్యాభర్తలకి ఉత్తమ సబ్ ఇంజనీర్ ప్రశంస పత్రం



ప్రజా గొంతుక న్యూస్ :

మంచిర్యాల జిల్లా శుక్రవారం 75 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా ఎన్ పి డి సి ఎల్ జిల్లా కార్యాలయంలో జాతీయ జెండాను పురస్కరించుకొని. జిల్లాలోని వేరువేరు మండలాల్లో పనిచేస్తున్న భార్యాభర్తలైన సబ్ ఇంజనీర్లు ఉత్తమ సేవా పత్రం జిల్లా ఎస్. ఈ శేషా రావు చేతుల మీదుగా దండపల్లి మండలానికి చెందిన సబ్ ఇంజనీర్ ఎలక్ట్రిక్ డిపార్ట్మెంట్ అన్నం దాసరి సాయి కృష్ణ అదే విధంగా బెల్లంపల్లి మండలానికి చెందిన అతని భార్య సబ్ ఇంజనీర్ ఎలక్ట్రాక్ డిపార్ట్మెంట్ అంజలికి అందజేసినారు ఒకే డిపార్ట్మెంట్లో ఇద్దరికీ. ప్రశంస పత్రం రావడం ఎంతో ఆనందంగా ఉందని సాయి కృష్ణ తండ్రి అన్నం దాసరి రవి ఈ సందర్భంగా పేర్కొన్నారు

## జిన్నారం మండల కేంద్రంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలో పాల్గొన్న ఎంపీపీ రవీందర్ గౌడ్



ప్రజా గొంతుక ప్రతినిధి వినోద్ కుమార్ జనవరి 26

**జిన్నారంలో పలు ప్రభుత్వ కార్యాలయాల వద్ద త్రివర్ణ పథకాన్ని ఆవిష్కరించిన ఎంపీపీ దమ్మగౌని రవీందర్ గౌడ్ జనవరి 26 గణతంత్ర దినోత్సవన్ని పురస్కరించుకొని జిన్నారం మండల కేంద్రంలో ప్రభుత్వ వైద్యశాలలో, అంబేద్కర్ విగ్రహం వద్ద, మండల ప్రజా పరిషత్ కార్యాలయాలలో జిన్నారం మండల ఎంపీపీ ధమ్మగౌని రవీందర్ గౌడ్ జెండాను ఎగరవేసారు. అనంతరం వారు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వంటి మహనీయులు మన దేశం కోసం రచించినటువంటి భారత రాజ్యాంన్ని ఈరోజు అమలు పరిచిన సందర్భంగా గణతంత్ర దినోత్సవాన్ని నిర్వహించుకోవడం జరుగుతుంది అని తెలిపారు. ఎన్నెన్నో త్యాగాల ఫలితమే మన ఈ స్వాతంత్ర భారతం అలాంటి దేశంలో గత 10 సంవత్సరాలుగా దొరల పాలనలో ఉన్న తెలంగాణ రాష్ట్రం బానిసత్వం నుంచి విముక్తి కలిగించుకొని మరో నవశేఖం లోకి అడుగుపెడుతున్న సందర్భంగా శాంతికి చిహ్నం గా మూడు రంగులు బెలూన్స్ ను గాలిలోకి వదిలి స్వేచ్ఛ తెలంగాణలో అడుగుపెడుతున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గంగు రమేష్, ఎంపీటీసీ జానా బాయ్ అమ్మ, ఎంపీటీసీ కోరబోయిన లావణ్య నరేష్, జిన్నారం మండలం ప్రభుత్వ అధికారులు మరియు ప్రజలు విద్యార్థులు పాల్గొన్నారు**

## రాజకీయ నాయకులకు మరియు జిహెచ్ఎంసి సిబ్బంది మధ్య ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్ పాల్గొన్న పృథ్వీరాజ్




ప్రజా గొంతుక ప్రతినిధి వినోద్ కుమార్ జనవరి 26

పటాన్చెరువు పట్టణంలో మైత్రి క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో ఈరోజు నిర్వహించిన ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా పటాన్చెరువు పట్టణ రాజకీయ నాయకులు మరియు జిహెచ్ఎంసి సిబ్బంది మధ్య జరిగిన మ్యాచ్ లో రాజకీయ నాయకుల టీం విజయంగా నిలిచింది. రాజకీయ నాయకుల టీంకు కెప్టెన్ గా కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ జిహెచ్ఎంసి టీమ్స్ సిబ్బంది కెప్టెన్ గా డిప్యూటీ కమిషనర్ సురేష్ కెప్టెన్ గా సారథ్యం వహించారు. మొదట టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న పొలిటిషన్ టీం 26 ఓవర్ లలో 155 రన్స్ చేయడం జరిగింది. 156 లక్ష్యంగా బరిలోకి దిగిన జిహెచ్ఎంసి సిబ్బంది టీం 126 రన్స్ కు ఆల్ అవుట్ కావడం జరిగింది. కార్యక్రమంలో కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్ గూడెం మధుసూదన్ ఆదర్శ్ రెడ్డి రాజన్ సింగ్ శ్రీధర్ చారి హర్షత్ లడ్డు మిరాజ్ వినోద్, చంద్రశేఖర్ , భాను జిహెచ్ఎంసి సిబ్బంది, మైత్రి క్రికెట్ క్లబ్ ఆర్గనైజర్లు, ఎన్ సి సి స్టూడెంట్స్, తదితరులు పాల్గొనడం జరిగింది.

## సంగారెడ్డి జిల్లా నూతన అధ్యక్షురాలుగా నియమించబడిన గోదావరి అంజిరెడ్డి



ప్రజా గొంతుక ప్రతినిధి వినోద్ కుమార్ జనవరి 26

సంగారెడ్డి జిల్లా నూతన అధ్యక్షురాలుగా నియమింపబడిన గోదావరి అంజి రెడ్డి పటాన్చెరువు మండలం నుండి రాష్ట్ర జిల్లా మండల బిజెపి నాయకులు దేవేంద్ర గౌడ్, బాల్ రెడ్డి, బాపిరాజు గౌడ్, మధుకర్ రెడ్డి, కృష్ణ గౌడ్, వీరేశం, సురేష్, ధనరాజ్ గౌడ్, విష్ణువర్ధన్, బాలరాజు గౌడ్, సుధాకర్ రెడ్డి, నాగరాజు, సిహెచ్ మల్లేష్, బిక్షపతి, గోపాల్ చారి, శ్రీకాంత్, వెంకటేష్, మధుసూదన్ రెడ్డి, రవీందర్, రాజేష్, వెంకటేష్, ప్రసాద్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, క్రాంతి కుమార్, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా గణితంత్ర దినోత్సవం......

మనోహరాబాద్ 26జనవరి(ప్రజా గొంతుక)



మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్,గ్రామ సర్పంచ్ చిట్కుల మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో భారత గణతంత్ర దినోత్సవంను పురస్కరించుకొని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎందరో మహానుభావుల ప్రాణ త్యాగాల ఫలితమే దేశానికి స్వాతంత్రం లభించిందని,భారతదేశ ఔన్నత్యం కోసం రాజ్యాంగాన్ని ఎందరో మహానుభావులు రూపొందించారన్నారు. రాజ్యాంగంలో పొందుపరిచిన సమానత్వాన్ని సర్వహక్కులను వినియోగించుకొని ఈతరం యువతీ యువకులు వారి జీవన గమనాన్ని అభివృద్ధి వైపు మళ్లించుకొని దేశ ప్రగతి కోసం పాటు పడాలన్నారు. అనంతరం గ్రామ ప్రజలందరికీ 75వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ లతావెంకటేష్ గౌడ్,మాజీ సర్పంచ్ ఐలయ్య యాదవ్,మాజీ ఉప సర్పంచ్ వెంకట్ రెడ్డి,వార్డు సభ్యులు మధుశ్రీ శోభన్ రాజు,రామిరెడ్డి,తౌఫిక్,బాలేష్,లాయిఖ్,కోఆప్షన్ సభ్యులు లావణ్యమల్లేష్ గౌడ్,పిఎసిఎస్ డైరెక్టర్లు జావేద్ పాష,వెంకట్ రెడ్డి,ఆత్మ కమిటీ డైరెక్టర్ రేణుకమహేందర్,నాయకులు,డ్వాక్రా మహిళలు,అంగన్వాడీ టీచర్లు,ఉపాధి హామీ మహిళలు,గ్రామ పంచాయతీ సిబ్బంది,గ్రామస్తులు పాల్గొన్నారు.

## త్రివేణి హాస్పిటల్ నందు 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు





ప్రజా గొంతుక ప్రతినిధి షేక్ షాకిర్ నల్లగొండ

నల్లగొండ జిల్లా నల్లగొండ పట్టణంలో నీ త్రివేణి హాస్పిటల్ నందు 75 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు డాక్టర్ చంద్రమౌళి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రవీణ్ డాక్టర్ త్రివేణి త్రివేణి హాస్పిటల్ స్టాఫ్ పాల్గొన్నారు

## కల్లు గీత సహకార సంఘం అధ్యక్షులుగా సంగెం సత్యనారాయణ



ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు

గుర్రంపూడు మండలం చామలేడు గ్రామం కల్లుగీత సహకార సంఘం అధ్యక్షులుగా సంగెం సత్యనారాయణ ఎన్నికైనట్లు శుక్రవారం ఆ సంఘం ఎన్నికల అధికారి దశరథ ప్రకటించారు. ఉపాధ్యక్షులుగా కట్ట రాములు, కార్యదర్శిగా పగడాల అంజయ్య, డైరెక్టర్ లుగా సోమ అంజయ్య, ముత్యం, సింగయ్య, యాదయ్య, కే యాదయ్య, కే శంకర్ ఎన్నికైనట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అయితగొని వెంకటేశం గౌడ్, సర్పంచ్ చక్రవర్తి డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పతాకాన్ని ఎగురవేసిన మున్సిపల్ కమిషనర్... రాజేందర్ కుమార్



ప్రజాగొంతుక/న్యూస్ కీసర ప్రతినిధి

కీస మండలం, నాగారం పురపాలక సంఘం కార్యాలయంలో 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని మున్సిపల్ కమిషనర్ జి.రాజేందర్ కుమార్ ఎగరేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడుతూ అమర వీరుల త్యాగ ఫలాన్ని వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని, చైర్మన్, వైస్ చైర్మన్ కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులకు, పత్రిక మిత్రులకు మున్సిపల్ సిబ్బందికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలపడం జరిగింది, ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్ర రెడ్డి, వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ మేనేజర్ కే.చంద్రశేఖర్, సానిటరీ ఇన్స్పెక్టర్ రామ్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# లిమ్స్ మదర్ అండ్ చైల్డ్ 75వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ పథకం జెండా ఆవిష్కరణ,

**ముఖ్యఅతిథిగా లిమ్స్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రామ్ రాజ్**

ప్రజా గొంతుక :శంషాబాద్

ప్రపంచ స్థాయిలో భారతదేశం గుర్తింపు గౌరవం పొందడం వెనుక రాజ్యాంగ వ్యవస్థను ఏర్పాటుచేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, గాంధీజీల కృషి మరవకూడదని వారి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ పునరంకితమై పని చేయాలని డాక్టర్ రామ్ రాజ్ కోరారు. 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా లిమ్స్ మదర్ అండ్ చైల్డ్ తో దుపల్లి, శంషాబాద్ పట్టణంలోని లో నిర్వహించిన వేడుకలలో లీమ్స్ డాక్టర్ ఎండి రామ్ రాజ్ ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్నిఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వివిధ మతాల, వర్గాల, కులాల వారు ఐక్యతతో గౌరవించేది మన రాజ్యాంగాన్ని అని రాజ్యాంగానికి లోబడి ప్రతి ఒక్కరూ పనిచేస్తారని అన్నారు. భారతదేశానికి ప్రపంచ స్థాయిలో గుర్తింపు గౌరవం మన రాజ్యాంగానికి ఉందని అటువంటి వ్యవస్థను ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, గాంధీజీల కృషి మరవకూడదని వారి ఆశయాల సాధన కోసం పునరంకితమై ప్రతి ఒక్కరూ పనిచేయాలని ఆయన కోరారు. తెలంగాణ ప్రాంత విముక్తి కోసం పోరాడి బలిదానాలు చేసుకున్న వారి త్యాగాలు మరువకూడదని వారి స్ఫూర్తితో వారి త్యాగాలు గుర్తు చేసుకుంటూ రాజ్యాంగం ద్వారా సంక్రమించిన హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని. హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రామ్ రాజ్ .ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాల క్రితం ప్రారంభించిన లిమ్స్ హాస్పిటల్ పేద ప్రజలకు ఆరోగ్యం అందించాలని కృత నిశ్చయంతో ఈ హాస్పిటల్ నెలకొల్పాను. హాస్పిటల్ ప్రారంభించినప్పటి నుంచి పేద ప్రజలకు ఆరోగ్యము దేంగా తక్కువ ఖర్చులో వారికి వైద్యం అందించడం జరుగుతుంది.



శంషాబాద్ షాద్ నగర్, ఇబ్రహీంపట్నం, ఈ ప్రాంతాలలో లిమ్స్ హాస్పిటల్లో ప్రారంభించి గ్రామీణ ప్రజలకు ఉచిత వైద్యము హెల్త్ క్యాంప్ల ద్వారా వారికి సేవ చేస్తున్నాము. ప్రతి ఒక్కరికి సేవ చేయడం అనే భాగ్యంతో ఆరోగ్యమే మహాభాగ్యం అన్న విధంగా పేద ప్రజలకు వైద్యం అందిస్తున్నాము. లీమ్స్ హాస్పిటల్ డాక్టర్స్ కు మరియు లిమ్స్ హాస్పిటల్ లో పనిచేస్తున్న వారందరికీ 75వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు..డాక్టర్ యోసధర్డాక్టర్ శ్వేతా డాక్టర్ స్మిత డాక్టర్ మార్కెంద్యాలుడాక్టర్ నిషిత డాక్టర్ గోవర్ధన్ డాక్టర్ ప్రవీణ్డాక్టర్ రితిక, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సాయి స్కూల్లో ఘనంగా జెండా పండుగ



పాపన్నపెట్ ప్రజా గొంతుక న్యూస్

పాపన్నపేట మండలం నార్సింగి శ్రీ సాయి స్కూల్లో 75వ గణతంత్ర వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. 100 మీటర్ల జాతీయ జెండా తో భారీ ర్యాలీ నిర్వహించారు. చిన్నారులు వేసిన భారత్ మాత, తెలంగాణ తల్లి, ఝాన్సీ లక్ష్మీబాయి, రుద్రమదేవి, సుభాష్ చంద్రబోస్, అల్లూరి సీతారామరాజు, డాక్టర్ అంబేద్కర్ వేషధారణలు అందర్నీ ఆకట్టుకున్నాయి. మహనీయుల వేషధారణకు గ్రామంలో అడుగడుగునా హర్షం వ్యక్తం చేశారు. అనంతరం పాఠశాలలో జరిగిన ఆట పోటీలలో గెలుపొందిన ఫస్ట్ సెకండ్ థర్డ్ కు విద్యార్థులకు పాఠశాల యజమాన్యం భాస్కర్ నరేష్ మహేష్ శివ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వినోద్ ,శ్రావణి ,మంజుల, రాజ్యలక్ష్మి, సింధూర, శ్రీలత, నవ్య, సభ, పూజిత, వందన తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా గణతంత్ర వేడుకలు



ప్రజా గొంతుక న్యూస్ :

గుర్రంపోడు మండలంలోని పాశవారుగును గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు సర్పంచ్ పాశం అలివేలమ్మ గోపాల్ రెడ్డి జాతీయ జెండాను ఎగరవేశారు కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమేష్ మెంబర్లు లక్ష్మణాచారి ఇద్దమ్మా శ్రీలత సత్యమ్మ భూపతి రెడ్డి వెంకట్ రెడ్డి సత్తిరెడ్డి

## శివ స్వాములకు అన్నదానం ఏర్పాటు

ప్రజా గొంతుక గద్వాల టౌన్:



శివ మాలాధారణ చేసిన శివ స్వాములకు మండలం (41) అన్నదానం ఏర్పాటు చేసినట్లు అలంపూర్ ఆలయాల కార్యనిర్వహణాధికారి ఆర్. పురేందర్ కుమార్ తెలిపారు. శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర అన్నదాన సత్రం నందు ఈ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయనైనదని ఆయన పేర్కొన్నారు. శివ స్వాములు అన్న ప్రసాదము స్వీకరించి శ్రీ స్వామి అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని ఆయన కోరారు.

## బాలికల ఉన్నత పాఠశాలలో గణతంత్ర వేడుకలు

ప్రజాగొంతుక న్యూస్ //భీమదేవరపల్లి

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ బాలికల ఉన్నత పాఠశాలలో 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం పాఠశాల ఆవరణలో నిర్వహించిన గణతంత్ర వేడుకలకు ముల్కనూర్ గ్రామ సర్పంచ్ మాడుగుల కొమురయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పుల్ల ప్రభావతి జాతీయ జెండాను ఆవిష్కరించి, గీతాలాపన చేశారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన క్రీడల్లో గెలుపొందిన విద్యార్థినులకు బహుమతులు అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధానోపాధ్యాయురాలు ప్రభావతి రాజ్యాంగ పీఠిక, రాజ్యాంగ పరిరక్షణ, గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను గూర్చి విద్యార్థులకు వివరించారు. పాఠశాలలో నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ జి.రవి,ఉపాధ్యాయులు ఇందిర, సుకన్య, జ్యోతి, అనురాధ, అరుణ, శ్యామల, రేణుక, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కలెక్టర్ కు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన జడ్పీ చైర్ పర్సన్ సరిత

ప్రజా గొంతుక గద్వాల టౌన్:



.. జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రం నందు గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ బి .ఎం. సంతోష్ కు జడ్పీ చైర్ పర్సన్ సరిత గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. గద్వాల జిల్లా జడ్పి చైర్ పర్సన్ సరిత వెంట నాయకులు పులిపాటి వెంకటేష్, నాగేంద్ర యాదవ్, భాస్కర్ యాదవ్ ,తుమ్మల నరసింహులు, ఎల్లప్ప, పెద్దొడ్డి రామకృష్ణ ,డిటిడిసి నర్సింలు, తదితరులు ఉన్నారు.

## అక్షర భారతి కాన్వెంట్ స్కూల్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





ప్రజాగొంతుక /ఇబ్రహీంపట్నం

మండలంలోని వర్షకొండ గ్రామంలో శ్రీ అక్షర భారతి కాన్వెంట్ స్కూల్ 75వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు చిన్నారులు జాతీయ పతాకంతో ర్యాలీ నిర్వహించారు. చిన్నారులు వేసిన భారత్ మాత, తెలంగాణ తల్లి, ఝాన్సీ లక్ష్మీబాయి, రుద్రమదేవి, వేషధారణలు అందర్నీ ఆకట్టుకున్నాయి. అనంతరం పాఠశాలలో చిన్నారులు డాన్స్ ప్రోగ్రాం లో పాల్గొని అందరిని ఆకర్షించారు ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ దగ్గుల అశోక్ మరియు ఉపాధ్యాయుని మరియు ఉపాధ్యాయురాలు మరియు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## క్యాతనపల్లి ప్రెస్ క్లబ్ లో జాతీయ జెండా ఎగురవేసిన ప్రెస్ సభ్యులు



ప్రజా గొంతుక న్యూస్ :

రామకృష్ణాపూర్ మంచిర్యాల జిల్లా శుక్రవారం 75 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ పినమల్ల గట్టయ్య జాతీయ జెండాను ఎగరవేసినారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశంలో గణతంత్ర దినోత్సవాన్ని భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజుగా జరుపుకుంటున్నామని 1950 ప్రతి సంవత్సరం జనవరి 26 భారతదేశ ప్రజలు జరుపుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు

## ఘనంగా గణితంత్ర దినోత్సవం......

ప్రజాగొంతుక /ఇబ్రహీంపట్నం





మండలంలోని వర్షకొండ లో ఎంపీటీసీల పోరం అధ్యక్షుడు ఫోనుకంటి వెంకట్ ఆధ్వర్యంలో 75 గణతంత్ర దినోత్సవంను పురస్కరించుకొని ఎంపిటిసి కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఎగురవేశారు అనంతరం హై స్కూల్ విద్యార్థిని లకు బహుమతి ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పోరం ఫోనుకొంటి వెంకట్, గ్రామ సర్పంచ్ దొంతుల శ్యామలతుక్కారం, ఉప సర్పంచ్ మంగిలిపెల్లి లక్ష్మణ్, బాయ్ లింగారెడ్డి, మద్దెనపల్లి జలంధర్, సల్వాల శంకర్, సల్వాల రమేష్, పర్రె రమేష్, మీర గంగాధర్,మధుర అన్వేష్, మరియు ఆశ వర్కర్లు, అంగన్వాడి టీచర్లు, మరియు బజరంగ్ సేన యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## చిట్కుల్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు పాల్గొన్న నీలం మధు ముదిరాజ్



ప్రజా గొంతుక ప్రతినిధి వినోద్ కుమార్ జనవరి 26

ప్రజలంతా జాతీయ భావం పెంపొందించుకోవాలని నీలం మధు ముదిరాజ్ అన్నారు,

75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని చిట్కుల్ గ్రామపంచాయతీతో పాటు పలు కాలనిలలో ఏర్పాటుచేసిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణతంత్ర స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ గౌరవించాల్సిన అవసరం ఉందని తెలిపారు. రాజ్యాంగ సృష్టికర్త అంబేద్కర్ స్ఫూర్తితో దేశ ఐక్యతను చాటుతూ ప్రతీ ఒక్కరూ గణతంత్ర వేడుకలను జరుపుకోవాలని సూచించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను ఆయన దృష్టికి తీసుకుని వచ్చారు. ఉపాధ్యాయుల వినతి ని పరిగణలోకి తీసుకుని విద్యార్థుల తాగునీటి కోసం ఎన్ఎంఆర్ యువసేన తరపున డ్రింకింగ్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఈఓ కవిత ఉప సర్పంచ్, ఎంపీటీసీలు,వార్డు సభ్యులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఆశా వర్కర్లు,యువజన సంఘాలు, విద్యార్థులు, కాలనీ వాసులు,తదితరులు పాల్గొన్నారు.

## వంగవీడు ఎం పీ యు పి ఎస్ నందు ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ ఉత్సవాలు






గ్రామ సర్పంచ్ కి ఘన సన్మానం

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి:

మధిర మండలం వంగవీడు ప్రాథమిక పాఠశాల ( ఎం:పీ యు పి ఎస్ ) నందు ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు సిహెచ్ సత్యనారాయణ రెడ్డి జెండా ఆవిష్కరణ చేసి విద్యార్థిని విద్యార్థులను మరియు తన ఆధ్వర్యంలో జరిగిన పాఠశాల అభివృద్ధి కార్యక్రమాల గురించి మాట్లాడడం జరిగింది. పాఠశాల నందు గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ పోటీలలో బాలుర కబడ్డీ ఆటలో మొదటి బహుమతిని దర్శి రాహుల్ తన టీం గెలుచుకున్నారు. ద్వితీయ బహుమతిని భవాని శంకర్ తన టీం సభ్యులు గెలుచుకున్నారు. గర్ల్స్ కబడ్డీ పోటీలో ప్రథమ బహుమతిని దర్శి చందన తన టీం సభ్యులు గెలుచుకున్నారు. ద్వితీయ బహుమతిని హైమావతి తన టీం సభ్యులు కలుసుకున్నారు. మిగతా పోటీలలో పాల్గొని గెలుపొందిన విద్యార్థిని విద్యార్థుల అందరికీ శీలం గోపాల్ రెడ్డి ( విశ్రాంత ఉపాధ్యాయులు) ఓబుల లక్ష్మారెడ్డి సౌజన్యంతో బహుమతి ప్రధాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అదేవిధంగా గ్రామ సర్పంచ్ బొగ్గుల పద్మావతి- వీరారెడ్డిని స్థానిక పంచాయతీ కార్యాలయం నందు జెండా ఆవిష్కరణ చేసి వారిని శీలం గోపాల్ రెడ్డి పంచాయతీ సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ రెండు కార్యక్రమాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ సత్యనారాయణ రెడ్డి పాఠశాల అధ్యాపకులు డి శ్యామల రావు నరసింహారావు గుల్జార్ మేడం మరియు గ్రామ పెద్దలు శీలం గోపాల్ రెడ్డి గ్రామ సర్పంచ్ బొగ్గుల పద్మావతి- వీర రెడ్డి పంచాయతీ సెక్రటరీ రాజేష్ సత్యనారాయణ రెడ్డి ప్రతాప్ రెడ్డి ఓబుల లక్ష్మారెడ్డి అంగన్వాడీ కార్యకర్తలు ఆశ వర్కర్ వెలుగు సిసి దర్శి కస్తూరి పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలు

ప్రజా గొంతుక /బచ్చన్నపేట మండలం

కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ బచ్చన్నపేట పట్టణ అధ్యక్షుడు మహాత్మ చారి ఆధ్వర్యంలో 75 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ

దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన స్వాతంత్ర్య సమరయోధులను, త్యాగమూర్తులను స్మరిస్తూ సెల్యూట్ చేసే రోజు కూడా ఇదే. అమర వీరుల త్యాగాలను గుర్తుతెచ్చుకుంటూ మన గుండెల్లో నిండిన దేశభక్తిని చాటుతూ, సగర్వంగా మన భరతమాతకు వందనాలు తెలుపుకుందాం అని ప్రతిష్టాత్మకంగా ప్రజాపాలన కార్యక్రమం నూతన ప్రభుత్వం పారదర్శక పాలన అందించడానికి, మన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. సమాజంలోని అన్ని వర్గాలకు స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు దక్కాలనేదే ప్రభుత్వ లక్ష్యం. రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలలో రెండు గ్యారెంటీలను ఇప్పటికే

పకడ్బందీగా అమలు చేస్తుంది. ప్రజాపాలన కార్యక్రమం ద్వారా మిగతా పథకాల్కైన రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి, చేయూత పథకాల కోసం ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించి అర్హులైన వారి నుండి దరఖాస్తులను స్వీకరించడం జరిగింది. ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేయడం జరిగింది.మహిళలకు మహాలక్ష్మి పథకం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే కార్యాచరణతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుంది. మహిళా సంక్షేమంలో భాగంగా మహాలక్ష్మి పథకం ద్వారా రాష్ట్రంలోని మహిళలు, బాలికలు, ట్రాన్స్‌జెండర్లు రాష్ట్రంలోని ఎక్కడినుంచిఎక్కడికైనాఆర్.టీ.సీ.బస్సుల్లో జీరో టికెట్ ఆధారంగా ఉచితంగా ప్రయాణించేందుకు 2023 డిసెంబర్ 9న మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించడం జరిగింది అని, మిగితా సంక్షేమ పథకాలు త్వరలోనే అమలు జరుగుతాయని అన్నారు.ఈసందర్భంగాఎంపీటీసీలు పుష్ప బాలకిషన్ గౌడ్, రాధ ఎల్లయ్య,మండల అధ్యక్షుడు



వంచ వెంకటరెడ్డి,జిల్లా సీనియర్ నాయకులుజిల్లెలసిద్ధారెడ్డి ,మహిళా అధ్యక్షురాలు వేణు వందన, ఉపాధ్యక్షులు దాచేపల్లి రాజయ్య ,మైపాల్ రెడ్డి, కోశాధికారి దేవరకొండ రమేష్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు దాచేపల్లి నర్సింగరావు, పట్టణ ఉపాధ్యక్షుడు అల్వాల రమేష్ , మండల పార్టీ సీనియర్ నాయకులు బ్రహ్మాచారి, జంగిటి విద్యనాథ్ నూకల బాల్రెడ్డి, వడ్డేపల్లి వెంకటరెడ్డి, వార్డు నెంబర్లు గోలిబుచ్చిరాజు,తమ్మడిమహేందర్,దిడిగా రమేష్, అవధూత శ్రీనివాస్, పెద్ద చిట్టి మోహన్ రెడ్డి, పెద్దింటి యాదగిరి పెద్దిటి శ్రీను అట్ల నర్సిరెడ్డి, రామకృష్ణ, బుస్సాన్ బాలరాజు, కూరెళ్ళ వెంకటరెడ్డి, చిలుముల సుధాకర్ రెడ్డి ,రామ్మోహన్ రెడ్డి మధుసూదన్ రెడ్డి, చెరుకూరి శ్రీనివాస్, ఎండి యూసుఫ్, షాబుద్దీన్, అట్ల నరేష్ రెడ్డి, వడ్డేపల్లి వెంకటరెడ్డి, పెద్దటి శీను, ఎద్దు నాగయ్య, హరికుమార్ హరి రాములు అబ్బ సాయిలు కిషన్ జార్జి , రాములు, కిష్టయ్య ,వల్లాల సత్యనారాయణ, నాగేష్, గంధ మల్ల ప్రవీణ్ కవ్వం రాజిరెడ్డి, అఖిల్ మాల, పోచంపల్లి నాగరాజు, పందిపెల్లి నర్సిరెడ్డి, కొండ రాము, అంజయ్య పైసా బిక్షపతి, బావులపల్లి పెంటయ్య, కొత్తపల్లి కిరణ్, కొత్తపల్లి రాజమౌళి, కంఠం కరుణాకర్, బండరి మల్లయ్య, నర్రా కరుణాకర్ ఎల్లారెడ్డి, పెనుపల్లి వెంకన్న, బుర్ర సత్తయ్య, నీల మల్లేశం, మీనలాపురం సిద్ధులు,నిల మల్లేశం, లక్కర్సు వెంకటేష్, అల్వాల బిక్షపతి, గంధమల్ల జంపయ్య ,సంజయ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ పతాకా వేడుకలు



జాతీయ పతాకాన్ని ఎగురవేసిన ఒకటో వార్డు కౌన్సిలర్ పంబాలు సరిత రమేష్

**ప్రజా గొంతుక న్యూస్ కీసర ప్రతినిధి:**

మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారం మున్సిపాలిటీ ఒకటో వార్డు రాయల్ ఫోర్ట్ కల్చర్ హెూమ్స్ అసోసియేషన్ కాలనీలో 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని పురస్కరించుకొని ఘనంగా జాతీయ పతాకాన్ని ఒకటో వార్డు కౌన్సిలర్ పంబాల సరిత రమేష్ చేతుమీదుగా ఎగరవేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ మెంబర్స్, కాలనీవాసులు పాల్గొన్నారు.

## పరిగి సబ్ జైలు సూపర్డెంట్ రాజకుమార్ కు ఉత్తమ సేవా పురస్కారం అందాజేత



ప్రజా గొంతుక, పరిగి డివిజన్ ప్రతినిధి: (విజయ్ కుమార్)

పరిగి నియోజకవర్గ: 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ జైళ్ల శాఖలో విధి నిర్వహణలో భాద్యతయుతంగా విధులు నిర్వహిస్తూ అత్యుత్తమ సేవలు అందించినందుకు గాను పరిగి సబ్ జైలు సూపరింటెండెంట్ ఎం రాజ్ కుమార్ ఉత్తమ సేవ పురస్కారం అందుకున్నారు. హైదరాబాద్ జైళ్ల శాఖ ఆధ్వర్యంలో జరిగిన గణతంత్ర వేడుకల కార్యక్రమంలో జైళ్ల శాఖ డి జి పి సౌమ్య మిశ్రా చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారం అందుకున్నారు, మరియు ఇదే రోజున వికారాబాద్ జిల్లా ఉత్తమ సేవా పురస్కారం కుడా తీసుకోవడం జరిగినది. ఉత్తమ సేవలు అందించినందుకు గాను ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు జైళ్లశాఖవర్గాలు పేర్కొన్నారు. ఈ పురస్కారాలు అందుకున్న పరిగి జైల్ సూపరింటెండెంట్ రాజకుమార్ ను జైళ్ల శాఖ హైదరాబాద్ రేంజ్ డి ఐ జి శ్రీనివాస్ మరియు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిఎస్పి రాంచంద్రం అభినందించారు.

## కలెక్టర్ కు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన జడ్పీ చైర్ పర్సన్ సరిత



ప్రజా గొంతుక గద్వాల టౌన్:

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రం నందు గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ బి .ఎం. సంతోష్ కు జడ్పీ చైర్ పర్సన్ సరిత గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. గద్వాల జిల్లా జడ్పి చైర్ పర్సన్ సరిత వెంట నాయకులు పులిపాటి వెంకటేష్, నాగేంద్ర యాదవ్, భాస్కర్ యాదవ్ ,తుమ్మల నరసింహులు, ఎల్లప్ప, పెద్దొడ్డి రామకృష్ణ ,డిటిడిసి నర్సింలు, తదితరులు ఉన్నారు.

## బుద్ల పూర్ గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనం ప్రారంభం



గ్రామ సర్పంచ్ మరోని భాయ్ పాండు నాయక్

ప్రజా గొంతుక, పరిగి డివిజన్ ప్రతినిధి: (విజయ్ కుమార్)

పరిగి నియోజకవర్గ, దోమ మండల పరిధిలోని, బుద్ల పూర్ గ్రామంలో, నూతన గ్రామపంచాయతీ కార్యాలయ భవనాన్ని ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు, గ్రామ సర్పంచ్ జే మరోణి బాయ్ పండు నాయక్ సమక్షంలో గ్రామపంచాయతీ కార్యాలయం ఓపెనింగ్ చేయడం జరిగింది, వారితోపాటు ఈ కార్యక్రమంలో, ఉప సర్పంచ్ రుక్మిణి తులసిరామ్ నాయక్ ,వార్డు మెంబర్ గోవర్ధన్ గౌడ్, యూత్ ప్రెసిడెంట్ యాదయ్య, మాజీ సర్పంచ్ రామచంద్రయ్య, గ్రామ కరోబర్ నరేష్, వార్డు సభ్యులు కో ఆప్షన్ సభ్యులు, గ్రామస్తులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## సత్య సాయి సేవ సమితి ఆధ్వర్యంలో దేవతమూర్తుల కళ్యాణాలు



ప్రజా గొంతుక /మహబూబాబాద్ /జనవరి/ 25

మహబూబాబాద్ లో సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో పి ఎస్ ఆర్ గార్డెన్ లో అంగరంగా వైభవంగా దేవతామూర్తుల కళ్యాణాలు ప్రారంభమైనవి. మొదటిరోజు సీతారామ కళ్యాణం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సామల శ్రీనివాస్ కన్వీనర్ బొడ్ల రామకృష్ణ సీనియర్ భక్తులు చౌడవరపు విద్యాసాగర్ భువనగిరి రవీంద్ర గుప్తా పులిమాటి రాజగోపాలం జిల్లా యువ సమన్వయకర్త ప్రదీప్ శ్రీ సత్యసాయి సేవా సంస్థల ఆధ్యాత్మిక విభాగం రాష్ట్ర సమన్వయకర్త శ్రీ రేగళ్ల అనిల్ కుమార్ గారు రాష్ట్ర సేవా విభాగం శ్రీ యాదగిరి గారు శ్రీ వందనం కమల్ కుమార్ ప్రకాష్ ఇమ్మడి చంద్రప్రకాష్ భవిరి శెట్టి నారాయణరావు చీదర ఉపేందర్ వెంపటి జగదీశ్వర్ కొండ్లె శ్రీనివాస్ మరియు జిల్లా మహిళా యువ సమన్వయకర్త నర్మద సాయిలత కవిత స్వరాజ్యం మాధవి స్వర్ణ శ్రీకల జ్యోతి చౌడవరపు సుజాత,మౌనిక ఇంకా వందల సంఖ్యలో జిల్లాలోని వివిధ పట్టణాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## బాధిత కుటుంబాని పరామర్శించిన సర్పంచ్ ప్రవీణ్ రావు



**పెద్దవంగర జనవరి26(ప్రజా గొంతుక ) :** పెద్దవంగర మండలం వడ్డెకొత్తపల్లి గ్రామానికి చెందిన పాక వెంకటమ్మ(45) హఠాన్మరణం చెందగా విషయం తెలుసుకున్న స్థానిక సర్పంచ్ ప్రవీణ్ రావు అరుంధతి మృతురాలు వెంకటమ్మ ఇంటికి వెళ్లి ఆమె పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించి,వారి కుటుంబ సభ్యులను ఓదార్చి,ప్రగాఢ సానుభూతిని తెలిపి,ఆర్థిక సహాయాన్ని అందించి, కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమం లో నేషనల్ హ్యూమన్ రైట్స్ పెద్దవంగర మండల చైర్మన్ కుమ్మరి రామ్మూర్తి,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్రగోర్ల రమేష్,బొల్లు స్వామి,చట్టు యాకన్న,దండుగల ఎల్లయ్య,కిరణ్ చారి,వెల్మ బీరన్న,దూదేకుల సైదులు, కొంతం స్వామి,బొల్లు మధు, స్వర్గం సోమయ్య,అజయ్, తదితరులు ఉన్నారు.

## మురిసిన మువ్వన్నెల జెండా...



భారత స్వతంత్ర ఉద్యమ స్పూర్తిని భావితరాలకు బోదించాలి

ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఘనంగా 75వ గణతంత్ర్య దినోత్సవ వేడుకలు

పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలచందర్.

**కుల్కచర్ల,ప్రజా గొంతుక ఘంటసాల :**

వికారాబాద్ జిల్లా ఉమ్మడి కుల్కచర్ల మండల పరిధిలోని కొత్తపల్లి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.బాలచందర్ ఆధ్వర్యంలో 75వ గణతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించినారు.ఈ వేడుకలకు గ్రామంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలల విద్యార్థులు అధ్యాపకులు, అంగన్వాడీ, యువజన సంఘాల నాయకులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున ర్యాలీతో వచ్చి మా పాఠశాలలో ఏర్పాటు చేసిన జాతీయ జెండా కార్యక్రమంలో పాల్గొన్నారు.భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్, మహనీయుల చిత్రపటానికి పూజా నిర్వహించి జాతీయ జెండాను ఎగురవేయడం జరిగింది. ఈ సందర్భంగా బాలచందర్ మాట్లాడుతూ ఎందరో త్యాగమూర్తుల త్యాగ ఫలితంగానే భారత దేశానికి 1947న స్వాతంత్రం వచ్చిందని అన్నారు.వారు తమ ప్రాణాలను తృణప్రాయంగా భావించి దేశం కోసం పోరాడారని పేర్కొన్నారు.అహింసా మార్గంలో మహాత్మా గాంధీ దేశానికి స్వాతంత్ర్యం సాధించి పెట్టారని కొనియాడారు.అలాగే అనునిత్యం సైనికులు దేశరక్షణ కోసం ప్రాణాలను పణంగా పెట్టి సరిహద్దుల్లో కాపలా కాస్తున్నారన్నారు.ఈ దేశంలో పుట్టిన మనం అందరం

వారందరికీ రుణపడి ఉంటామన్నారు.అదేవిధంగా 1950 జనవరి 26న ప్రపంచంలో అతి పెద్ద లిఖిత పూర్వక రాజ్యాంగం భారత రాజ్యాంగం అని కొనియాడారు.ప్రతి ఒక్కరు బాధ్యత గల పౌరులుగా దేశం కోసం, సమాజం కోసం పని చేయాలని సూచించారు. పాఠశాల విద్యార్థులు అందరిని అలరించే విదంగా ఉత్తమ ప్రతిభ కనబరిచి కొన్ని సంకృతిక కార్యక్రమాలు నిర్వహించినారు.ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు గోపాల్,చందర్,రాజు,హరిప్రసాద్, పాండు, బాలమణి,మోహన్,బాల్ రాజు,పురుషోత్తం, బాల్య, రాజా,ఘంటసాల పెంటయ్య,పిజికల్ డైరెక్టర్ రాము,హాస్టల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు క్రీడ సామగ్రి అందించిన ఎంపీటీసీ



ప్రజా గొంతుక /బచ్చన్నపేట మండలం:

జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం, అలింపూర్ లోని ప్రాథమికోన్నత పాఠశాల లో విద్యార్థుల కు గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని క్రీడా సామాగ్రిని ఎంపీటీసీ మొహమ్మద్ మసూద్ వారి సోదరుడు మొహమ్మద్ ఇక్బాల్ చేతుల మీదుగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యాదయ్య కు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడలతో మానసిక ఉల్లాసం తో పాటు శరీరం దృఢంగా మారుతుందని అన్నారు .ఈ కార్యక్రమం లో సర్పంచ్ నరెడ్ల బాల్రెడ్డి కాంగ్రెస్ మండల ఉపాధ్యక్ష్యులు జ్యోతి భాస్కర్ నజీర్ కనకయ్య కర్ణకర్ రెడ్డి పరమేష్ ఉపాధ్యాయులు కోటి బాలకృష్ణ నరసమ్మ మంగ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## చిన్నారిని ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి



ప్రజా గొంతుక ప్రతినిధి/ మహబూబ్నగర్

దేవరకద్ర నియోజవర్గం బూత్పూర్ మున్సిపాలిటీ 10వ వార్డ్ బి ఆర్ఎస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ గడ్డం బిమస్వామి కూతురి మొదటి పుట్టినరోజు సందర్భంగా దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి స్వయంగా ఇంటికి వెల్లి పాపను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎస్ బస్వరాజ్ గౌడ్ , ఎంపీపీ కదిరే శేఖర్ రెడ్డి , మండల ముఖ్య నాయకులు . కార్యకర్తలు పాల్గొన్నారు

## పాఠశాలకు సౌండ్ బాక్సులు అందజేత



ప్రజా గొంతుక/ఆలేరు నియోజకవర్గం ప్రతినిధి/ బొమ్మలరామారం

మండలంలోని సోలిపేట గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని గూడ సింహ్మారెడ్డి, సుమారు 30 వేల రూపాయల డిజె సౌండ్ బాక్సులను పాఠశాలకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని ఆయన అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన ఎంతోమంది ఉన్నత స్థానాల్లో ఉన్నారని విద్యార్థులు చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నవీన్ గౌడ్, మాజీ జెడ్పిటిసి సభ్యులు రాజేశ్వర్ యాదవ్, ప్రధానోపాధ్యాయురాలు సుధా, ఉపాధ్యాయులు రమేష్, సంజన,రమేష్ శ్రీకృష్ణ యాదవ సంఘం యూత్ ప్రధాన కార్యదర్శి ఉపేందర్ యాదవ్, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు రాజేష్ గౌడ్, ఉపచారి గ్రామస్తులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## గణతంత్ర దినోత్సవ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు బహుమతుల అందజేత



ప్రజా గొంతుక ప్రతినిధి,డిండి:

గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని నల్గొండ జిల్లా గుండపల్లి మండలం గోనబోయినపల్లి గ్రామంలో కీర్తిశేషులు కొప్పు సావిత్రి జ్ఞాపకార్థం ఆమె కుమారుడు కొప్పు బాలకృష్ణ ఆధ్వర్యంలో గోనబోయినపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బహుమతుల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ డిండి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బద్దెల శ్రీనివాస్ యాదవ్ పాల్గొని ఆయన చేతుల మీదుగా క్రీడలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాల ఆశాజ్యోతి గౌరవనీయులు ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను సాధించాలని అన్నారు భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఇచ్చిన హక్కులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులు భవిష్యత్తులో మంచి స్థాయికి ఎదగాలని ఐఏఎస్ ఐపీఎస్ సాధించాలని అలాగే రాజకీయాలలో అన్ని రంగాలలో ముందుండాలని దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు సిబ్బంది గ్రామ ఉపసర్పంచ్ మాడుగుల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీపతి పుల్లయ్య, వార్డు నెంబర్లు గడిగె నాగరాజు, బద్దెల పద్మ, బద్దెల నిరంజన్, బరపటి అరవింద్, బూత్ లెవెల్ ఏజెంట్లు పెరుమాళ్ళ అనిల్ కుమార్, వరికుప్పల రవి,రగడపల్లి రామస్వామి, ఇరగదిండ్ల కృష్ణయ్య, రేనయ్య, పాతుకుల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రానికి పప్పు కుక్క వితరణ



రాజపేట జనవరి 26 ప్రజా గొంతుక న్యూస్ భువనగిరి జిల్లా ప్రతినిధి:రాజపేట మండలం దూది వెంకటాపురం 1అంగన్వాడి సెంటర్లో శుక్రవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా యువసేన యూత్ సహకారంతో స్వాతంత్ర యోధుల ఫోటోలు మరియు పప్పు కుక్కర్ పిల్లలకి చాక్లెట్స్ బిస్కెట్స్ డొనేట్ చేశారు. మరియు ఉప సర్పంచ్ పిల్లల ఆటలకు ప్లేట్లు బహుకరించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ కనకరాజు శిరీష్ ప్రైమరీ స్కూల్ జ్యోతి మేడం గార కేశవులు సార్ ఉదయ్ కుమార్ సార్ అంగన్వాడీ టీచర్స్ సుజాత వసంత ఆశ వర్కర్లు ఆయా తల్లిదండ్రుల విద్యార్థులు పాల్గొన్నారు.

# జనగామ జిల్లా వ్యాప్తంగా ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు




















## 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా బాల బాలికలకు సోలార్ లైట్లు బహుమతి




(ప్రజా గొంతుక):26.01.2024.

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాప్రా మండల్ లో శుక్రవారం రోజున జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రభుత్వ పాఠశాలలో 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కమల్తాళ్యావాజ్ఝల కమలపంత్వాజుల మేడం చేతుల మీదుగా పదవ తరగతి చదువుతున్న విద్యార్థి విద్యార్థినులకు వేసవికాలంలో కరెంటు పోతే రాత్రి సమయంలో చదువుకోవడానికి ఇబ్బందుగా గురవుతారని ఇట్టి విషయం గుర్తించి కమలాపంత్ మేడం సోలార్ లైట్స్ బహుమతిగా ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఉపాధ్యాయురాలు విద్యార్థిలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్వో . ఎంపీడీవో ఆఫీస్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



ప్రజా గొంతుక న్యూస్ దోమ ప్రతినిధి కృష్ణ యాదవ్

దోమ మండల కేంద్రంలోని ఎమ్మార్వో ఎంపిడిఓ ఆఫీస్ ఆవరణలో ఎమ్మార్వో పురుషోత్తం ఎంపీపీ అనసూయమ్మ ప్రభుత్వా అంచనాల జెండా ఆవిష్కరణ జరపడం జరిగింది .గణతంత్ర వేడుకల్లో భాగంగా దోమ మండల కేంద్ర పలుచోట్ల జండా కార్యక్రమం ఉత్సవాలలో పాల్గొని జెండా ఎగరవేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తెల్లదొరల రాజ్యమేలుతున్న సకాలంలో స్వాతంత్రం కోసం పోరాడి తృణప్రాయంగా అర్పించిన చరిత్ర భారతదేశ సమ్మరయోధులు ఎందరో ఉన్నారు.ముఖ్యంగా తొలి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గాంధీ జి లాంటి మహనీయులు చేసిన కృషి మరువలేనిది అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ఓదారిలో ఉన్న అధికారులు ఎమ్మార్వో ఆఫీస్ లో ఉన్న సిబ్బంది ఎంపీడీవో ఆఫీస్ లో ఉన్న సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొని గణతంత్ర దినోత్సవాన్ని జరిపారు..

## అంగన్వాడీ కేంద్రాలకు సీలింగ్ ఫ్యాన్లు పంపిణీ



రాజాపేట జనవరి 26 ప్రజా గొంతుక న్యూస్ భువనగిరి జిల్లా ప్రతినిధి:

మండలం లోని బొందుగుల గ్రామంలో శుక్రవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఎంపీపీ చేతుల మీదుగా అంగన్వాడీ కేంద్రాలకు సీలింగ్ ఫ్యాన్లను బిజెపి నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్స్ ఫ్యాన్లు అందజేసిన నాయకులకు కృతజ్ఞత ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోపగాని బాలమని యాదగిరి గౌడ్, మాజీ ఎంపిటిసి కొమ్ము పాండు, బిజెపి నాయకులు పుట్ట వీరయ్య షాపురం శ్రీశైలం రాజం నగేష్ అమ్మరాజు శీను కోనేటి విజయ్, ప్రధానోపాధ్యాయులు అంగన్వాడీ టీచర్స్ భాగ్య సోని తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

ప్రజా గొంతుక/ ఆలేరు నియోజకవర్గం ప్రతినిధి/బొమ్మలరామారం



మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో సర్పంచ్ పల్లె ఇందిరా బాల్ నర్సయ్య గౌడ్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. సర్పంచ్ పల్లె ఇందిరా జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన జెండాను అంబేద్కర్ సంఘం సభ్యులతో కలిసి ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ యాదగిరి ముదిరాజ్, ఎంపీటీసీ శ్రీహరి నాయక్, వార్డు సభ్యులు వెంకటేష్, శేఖర్, బాల్ నర్సింహ గ్రామ ప్రజలు మహేష్, సింగిల్ విండో డైరెక్టర్ వెంకటేష్ గౌడ్,కనకరాజు, దేవి వెంకటేష్, గడ్డం కుషలయ్య, ఈద వెంకటేష్, బొందిల మహేందర్, గడ్డం స్వామి, మల్లేష్, పలువురు పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు...



ప్రజా గొంతుక :75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా

శుక్రవారం రోజున భారత రాజ్యాంగ 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ మైదానంలో జరిగిన గణతంత్ర దినోత్సవం లో భాగంగా శ్రీ గౌతమ్ పొట్రు జిల్లా కలెక్టర్ గారిచే జిల్లా బాలల పరిరక్షణ కొరకు సేవలకు మహిళ శిశు సంక్షేమ శాఖ చెందిన ఉత్తమ ఉద్యోగిగా శ్రీ డాక్టర్ ఎండి. ఇంతియాజ్ రహీం జిల్లా బాలల పరిరక్షణ అధికారిని, అభినందించారు ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొన్న.. బీఎస్పీ పార్లమెంట్ ఇంచార్జి దాసరి ఉష



ప్రజా గొంతుక ఓదెల :

శుక్రవారం 75 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఓదెల మండలం కనగర్తి గ్రామం తమ సొంత గ్రామం కనగర్తిలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని రాజ్యాంగం యొక్క విలువలను తెలిపారు.దాసరి పద్మా హనుమయ్య జడ్పీహెచ్ఎస్ , కనగర్తి లెక్క ప్రతీ పాఠశాల తయారుకావాలంటె రాజకీయాలతోనే సాధ్యమవుతుందని, అలాంటి రాజకీయ నాయకులను ఓటుతోని మనమే ఎన్నుకుంటామని, అలంటి అమూల్యమైన ఓటు అమ్ముకోవద్దని, భారత దేశం యొక్క భవిష్యత్తు ఈ చిన్నారుల భవిష్యత్తేనని, ఓటు విలువలను తెలియజేశారుఅదేవిధంగా ఉన్నత చదువుల కోసం ప్రతి సంవత్సరం 9జిపిఏ కంటె ఎక్కువ సాదించిన వారికి పదివేల రూపాయలు బహుమతిగా ఇవ్వడం జరుగుతుందనిఈ సంవత్సరం కూడా 9.0 జిపిఏ సాదించినవకి కంటె ఎక్కువ సాదించిన. ప్రథమ. ద్వితీయ. తృతీయ. విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకొని పెద్ద కంపెనీలు పెట్టిమన గ్రామానికి తిరిగి మేలు చేసి గ్రామంలో పేదరికం లేకుండా చేయాలని తాము అందించిన పదివేల రూపాయల బహుమతిని విద్యకు ఉపయోగించుకోవాలని తెలియజేస్తూ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి అసెంబ్లీ కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జి దాసరి ఉష. మరియు ఉపాధ్యాయులు విద్యార్థులుపాల్గొన్నారు.



## మనసున్న జననేత అంజన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మల్లంపేట్ ప్రవీణ్

## విద్యాశాఖ మంత్రిగా ప్రొఫెసర్ కోదండరాం.?

షాద్ నగర్ :జనవరి 26(ప్రజా గొంతుక
హైదరాబాద్:జనవరి 26



మలిదశ తెలంగాణ ఉద్యమ సమయంలో క్రియాశీలకంగా వ్యవహరిం చిన వ్యక్తి ప్రొఫెసర్ కోదండ రాం. ప్రొఫెసర్ కోదండ రాంను రేవంత్ సర్కార్ గవర్నర్ కోటాలోఎమ్మెల్సీ గా అవకాశం కల్పించింది. ఈనేపథ్యంలోనితెలంగాణ రాష్ట్ర నూతన విద్యాశాఖ మంత్రిగానియమితులయ్యే అవకాశం మెండుగా కనిపిస్తుంది.త్వరలోనే కాంగ్రెస్ అధిష్టానం ఈ విషయాన్ని బయట పెట్టనుంది.

## పాఠశాల అభివృద్ధికి విరాళం ప్రకటించిన అర్థ వెంకట్ రెడ్డి



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం అల్లాపురం గ్రామంలో అర్థ కృష్ణా రెడ్డి కమలమ్మ సహకారంతో నిర్మించనున్న ఎస్సీ స్మశాన వాటిక స్నానపు గదుల నిర్మాణంకు స్తానిక సర్పంచ్ కొలను శ్రీనివాస్ రెడ్డి అర్థ వెంకట్ రెడ్డి లు శుక్రవారం నాడు శంకుస్థాపన చేశారు.అనంతరం ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన గణతంత్ర వేడుకలో పాల్గొని విద్యార్దులకు సర్పంచ్ కొలను శ్రీనివాస్ రెడ్డి అర్థ వెంకట్ రెడ్డి లు బహుమతులుఅందజేశారు.పాఠశాల అభివృద్ధి కోసం అర్థ వెంకట్ రెడ్డి లక్ష రూపాయలను విరాళంగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బొడ్డు జయంతి జంగయ్య వార్డ్ సభ్యులు రాసాల నాగరాజు యంజాల గాలయ్య టేకుల వెంకట్ రెడ్డి వరకాంతం సరితరవీందర్ రెడ్డి రాసాల స్వప్నశ్రీకాంత్ టెకుల దామోదర్ రెడ్డి భూతం జయమ్మ శ్రీశైలం గౌరవ అధ్యక్షులు వరకాంతం మహిపాల్ రెడ్డి సింగిరెడ్డి మహిపాల్ రెడ్డి రాసాల రజనీకాంత్ అర్థ మాధవ రెడ్డి అర్థ భూపాల్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి వేముల రజిత ఉపాధ్యాయులు విద్యార్దులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గుగ్గిళ్ళ దివ్యమూర్తిని సన్మానించిన ఎంపీడీవో



ప్రజా గొంతుక ప్రతినిధి /ఖమ్మం:

వివరాల్లోకెళితే ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం కొత్త కొత్తూరు గ్రామంలో గల గ్రామపంచాయతీ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ సందర్భంగా అపర మేధావి గుగ్గిళ్ళ దివ్యమూర్తిని ఆహ్వానించడం జరిగింది గణతంత్ర వేడుకలను ఉద్దేశించి గ్రామపంచాయతీ అభివృద్ధిని వివరిస్తూ గుగ్గిళ్ళ దివ్యమూర్తి ప్రసంగించారు తదనంతరం గ్రామ సర్పంచ్ వల్లాల రాధాకృష్ణ నాయకులు వెన్నపూసల సీతారాములు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంపీడీవో రెవిన్యూ ఇన్స్పెక్టర్ గ్రామపంచాయతీ సెక్రటరీ ఇతర అధికారులు గ్రామ ఉపసర్పంచ్ వార్డ్ మెంబర్లు ఇతర గ్రామ పెద్దలు, కలిసి గుగ్గిళ్ళ దివ్యమూర్తిని ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా గ్రామపంచాయతీ సర్పంచ్ మాట్లాడుతూ ఎన్నో అవార్డులు కైవసం చేసుకున్న గుగ్గిళ్ళ దివ్యమూర్తి మా గ్రామంలో ఉండడం నాకు సంతోషంగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వల్లాల రాధాకృష్ణ,వెన్నపూసల సీతారాములు, గ్రామపంచాయతీ సెక్రటరీ, మండల ఎంపీడీవో, రెవెన్యూ ఇన్స్పెక్టర్, ఇతర అధికారులు, వార్డ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ అక్షర గ్రామర్ స్కూల్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు




ప్రజా గొంతుక న్యూస్మహమ్మదాబాద్ జనవరి 26

మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం

అక్షర గ్రామ స్కూల్లోని గణతంత్ర వేడుకలకు ముఖ్య అతిథులుగా మహమ్మదాబాద్ ఎస్సై సురేష్ మరియు దేశాయిపల్లి సర్పంచ్ రఘువర్ధన్ పాఠశాల చైర్మన్ మోహన్ రెడ్డి హాజరై విద్యార్థులు చదువుతో పాటుగా అన్ని రంగాలలో ప్రావీణ్యం సంపాదించాలని మరియు ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు వారి యొక్క ఆటపాటలతో చాలా సందడిగా వేడుకను జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రైబల్ సాంగ్ చాలా ఆకర్షణీయంగా అందరిని ఆకట్టుకోవడం జరిగింది ఆటలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థినిలకు బహుమతులు అందించడం జరిగింది ఈ సమావేశంలో పాఠశాల కరస్పాండెంట్ ప్రహ్లాద్ రెడ్డి, ప్రిన్సిపల్ రాజేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీలత, నాగమణి, రాజేశ్వరి, గాయత్రి, రేష్మ, కృష్ణమ్మ, నాగమణిషా, మరియు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొనడం జరిగింది

# మంచిర్యాల న్యాయస్థానంలో ఘనముగా ఘనతంత్ర దినోత్సవ వేడుకలు

//ప్రజాగొంతుక // ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా క్రైమ్ ప్రతినిధి // జనవరి 27//

75 వ ఘనతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మంచిర్యాల జిల్లా ప్రధాన న్యాయస్థానంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నకు ముఖ్య అతిధిగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం పోలీస్ ల వందన%శీ% స్వీకరించారు. ఘనతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు మరియు కోర్ట్ సిబ్బంది కీ గత వారం రోజులనుంచి నిర్వహించిన క్రీడాపోటిలలో గెలుపొందిన విజేతలకు అతిధులుగా వచ్చిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి అర్పిత మారంరెడ్డి మరియు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి సి సంపత్ లు పాల్గొని బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ పులి రాయమల్లు, సురేందర్ ఉపాధ్యాయ మరియు ఏజీపీ ఎన్ మల్లారెడ్డి, ఎస్ స్వామీ లు పాల్గొనగ ఈ కార్యక్రమంనకు అధ్యక్షులుగా బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కొత్త సత్తయ్య నిర్వహించారు. ఇంకా ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ రంగు మల్లేష్, ఉపాధ్యక్షులు అనిల్ రాజు, జాయింట్ సెక్రటరీ ఉప్పరి సాగర్, కోశాధికారి కటుకూరి గంగయ్య, క్రీడల కార్యదర్శి సునీల్ శాంతికుమార్, లైబ్రరీ సెక్రటరీ సుంకు లక్ష్మినారాయణ, న్యాయవాదులు కర్రే లచ్చన్న, కోట మల్లయ్య, చుంచు సదానందం, పేరం రాజయ్య, ఎండి సంధాని, వోడ్నాల సత్యనారాయణ, ఆకుల రవీందర్, చిట్ల రమేష్, గడ్డం శ్రీనివాస్, డి మనోహర్ రావు, ఆర్ఆర్ రాములు, సుంకర భుజంగరావు, బండవరపు జగన్, దొడ్డి తిరుపతి, మల్లికార్జున్ రెడ్డి, మురళి కృష్ణ, లింగంపల్లి శరత్ బాబు, గోపతి రవి కుమార్, గడ్డల శ్రీరామ్, రాజా రమేష్, గడప ఉమేష్, అరమండ రవికుమార్, ఆగలుడ్యూటీ సత్యనారాయణ, నోముల సంతోష్ గౌడ్, గురువయ్య, నంది మహేందర్, భీమా రంజిత్, సతీష్, సెల్వరాజు, తుల ఆంజనేయులు,



నటేశ్వర్, అల్లం శ్రీను, రమణ రెడ్డి, ప్రదీప్ చంద్ర, నటేశ్వర్ మరియు మహిళా న్యాయవాదులు సత్య శ్రీలత, సుమలత, సమతరాణి, స్నేహలత, రజని, భవానీ, సింధూజ, ఐశ్వర్య తదితర న్యాయవాదులు మరియు కోర్ట్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ముజాహిద్ పూర్ గ్రామంలో ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**అంబేద్కర్ యువ శక్తి యువజన**
**సంఘం ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు**
ప్రజా గొంతుక, పరిగి డివిజన్ ప్రతినిధి: (విజయ్ కుమార్)

పరిగి నియోజకవర్గ, కుల్కచర్ల మండల పరిధిలోని, ముజాహిద్ పూర్ గ్రామంలో, అంగరంగ వైభవంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అంబేద్కర్ యువశక్తి యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకోవడం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ఎందరో త్యాగమూర్తుల త్యాగ ఫలితంగానే భారత దేశానికి 1947న స్వాతంత్రం వచ్చిందని అన్నారు.వారు తమ ప్రాణాలను తృణప్రాయంగా భావించి దేశం కోసం పోరాడారని పేర్కొన్నారు.అహింసా మార్గంలో మహాత్మా గాంధీ దేశానికి స్వాతంత్ర్యం సాధించి పెట్టారని కొనియాడారు.అలాగే అనునిత్యం సైనికులు దేశరక్షణ కోసం ప్రాణాలను పణంగా పెట్టి సరిహద్దుల్లో కాపలా కాస్తున్నారన్నారు.ఈ దేశంలో పుట్టిన మనం అందరం

వారందరికీ రుణపడి ఉంటామన్నారు.అదేవిధంగా 1950 జనవరి 26న ప్రపంచంలో అతి పెద్ద లిఖిత పూర్వక రాజ్యాంగం భారత రాజ్యాంగం అని కొనియాడారు.ప్రతి ఒక్కరు బాధ్యత గల పౌరులుగా దేశం కోసం, సమాజం కోసం పని చేయాలని వారు అన్నారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు, కిన్నెరి వెంకటేష్, పడేగల్ల శ్రీనివాస్, చిట్టెల విజయ్ కుమార్, కరోబార్ యాదయ్య, పి భాస్కర్, గుండా రాజు, చిట్టేల సుమన్, సి, వినోద్ కుమార్, కె శ్రీను, చిట్టేల ఆనందం, చిట్టేల శ్రీనివాస్, డి శ్రీనివాస్, కరెంట్ డిపార్ట్మెంట్ నర్సింలు, స్థానిక



నాయకులు గ్రామస్తులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**జాతీయ జెండా ఎగరవేసిన ఎమ్మెల్యే జిఎంఆర్.**
ప్రజా గొంతుక దేవరకద్ర:

భారత రాజ్యాంగ రూపకల్పన జరిగి 75 ఏళ్లు గడిచినా దేశంలో పేదరికం ఇంకా శాశ్వతంగా నిర్మూలన జరగలేదని, పేదవాడి బతుకులు మార్చేందుకు నాయకులు పోరాడగలిగినప్పుడే మహనీయులు తెచ్చిన స్వాతంత్రానికి సార్థకత చేకూరుతుందనీ దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్)అన్నారు. గణతంత్ర వేడుకలలో భాగంగా నియోజకవర్గంలోని పలుచోట్ల జెండా ఉత్సవాలలో పాల్గొని జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు తెల్లదొరల రాజ్యమేలుతున్న కాలంలో స్వతంత్రం కోసం పోరాడి ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీకి ఉందన్నారు. తరువాత కాలంలో దేశాభ్యున్నతి కోసం తమ పార్టీ ఎంతగానో పాటుపడిందనీ, కాంగ్రెస్ చేసిన పోరాటం వల్లనే ఈ రోజున అందరూ స్వేచ్ఛగా జీవిస్తున్నారని వెల్లడించారు. రాజ్యాంగాన్ని రూపొందించడంలో తొలి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దర్శినికత, దూరదృష్టి కలిగిన మహనీయులు చేసిన కృషి మరువలేనిదనీ, చిరస్మరణీయం అని. అన్నారు. జాతిపిత మహాత్మా గాంధీతో కలిసి స్వాతంత్ర పోరాటంలో పాలుపంచుకోవడమే కాకుండా, రాజ్యాంగాన్ని రూపొందించిన తర్వాత ప్రధానలుగా దేశాన్ని ఒక విజన్ వైపు నడిపించిన ఘనత పండిత్ జవహర్ లాల్ నెహ్రూ, శ్రీమతి ఇందిరా గాంధీ లకు దక్కుతుందన్నారు. ప్రజాస్వామ్యానికి లోబడి పని చేసే పార్టీగా కాంగ్రెస్ పార్టీ నేటికీ కొనసాగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమాల్లో వివిధ మండలాల ప్రభుత్వ అధికారులు కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి // చర్ల//



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల పరిధిలోని తేగడ జడ్పీ.హెచ్.ఎస్ హైస్కూల్లో 75వ గణతంత్ర వార్షికోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించిన హెచ్ఎం. పరిటాల వెంకటరమణ. అనంతరం జెండా ఆవిష్కరించి, బాల బాలికలను తేగడ గ్రామ వీధులలో ర్యాలీ నిర్వహించి బాల,బాలికలతో క్రీడా సాంస్కృతిక కార్యక్రమాలు నృత్య ప్రదర్శనలు, నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా హెచ్.ఎం. మాట్లాడుతూ భారత రాజ్యాంగ విశిష్టతను గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేసి మంచి నడవడికతో క్రమశిక్షణతో శ్రద్ధగా విద్యను అభ్యసించి ఉత్తమ పౌరులుగా సమాజంలో మంచి పేరు తెచ్చుకోవాలని రాజ్యాంగం మనకు కల్పించిన హక్కులను సద్వినియోగం చేసుకోవాలని ఉన్నత శిఖరాలను అవరోధించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, పెద్దలు, పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మేడారం జాతర పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన పంచాయతీ రాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క



**జాతర పనులు ఈ నెల చివరి వరకు పూర్తి కావాలి**
ప్రజాగొంతుక న్యూస్ /ములుగు/ ప్రతినిధి:కె అనిల్ కుమార్.

ములుగు: శుక్రవారం మేడారం జాతర పనులను మంత్రి అనసూయ సీతక్క జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి జిల్లా ఎస్పీ శబరిష్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు.జరుగుతున్న పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు.మొదటగా వి ఐ పి పార్కింగ్ స్థలాన్ని , ఆర్టీసీ బస్ స్టాండ్ , హరిత హెూటల్ , జంపన్న వాగు స్నాన ఘటలు, స్థూపం రోడ్ , కొత్తూరు సమీపం లోని మరుగు దొడ్ల పనులను పరిశీలించారు. అనంతరం కన్నేపల్లి గ్రామం లోని సారలమ్మ దేవాలయ పరిసరాలను పరిశీలించారు ఈ సందర్భంగా స్థానిక పూజారి కాక రంజిత్ దేవాలయ సమీపం మరుగు దొడ్లు, త్రాగు నీరు , లైటింగ్ ఏర్పాటు చేయాలని కోరారు.వెంటనే సంబంధిత అధికారులకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు.అనంతరం మీడియా తో మంత్రి మాట్లాడుతూ ఈ నెల చివరి లోపు జాతర పనులు పూర్తి ఔతయని తెలియ జేశారు.దేశం లో ఎక్కడ లేనటువంటి విధంగా ఎలాంటి డబ్బులు చెల్లించకుండా దైవ దర్శనం జరిగే ప్రసిద్ధ ఆలయ ప్రాంతం మన మేడారం అని కాబట్టి అధికారులు పనులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సకలం లో పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ అంకిత్, అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు) పి శ్రీజ, దేవాదాయ శాఖ అధికారి రాజేంద్రర్ , పంచాయతీ అధికారి వెంకయ్య, ఈ ఈ అజయ్ కుమార్ , డి ఎస్ పి రవీందర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## జుక్కల్: కౌలాస్ కోట పై తొలిసారిగా జాతీయ జెండా ఎగర వేసిన జుక్కల్ ఎమ్మెల్యే



( ప్రజా గొంతుక న్యూస్ జుక్కల్

జనవరి 26) కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం లోని కౌలాస్ కోట పై చరిత్రలోనే తొలిసారిగా చరిత్ర ఆత్మకమైనా కౌలాస్ కోటపై గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తోట లక్ష్మి కాంతారావు కౌలాస్ కోటపై జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అధికారులు,పాఠశాల విద్యార్థులు, అధ్యాయాలు తదితరులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న నిడమనూరు సబ్ రిజిస్టర్ మరియు దస్తావేజు లేఖరులు




ప్రజా గొంతుక ప్రతినిధి షేక్ షాకీర్ నాగార్జునసాగర్ నియోజకవర్గం నిడమనూరు

నల్లగొండ జిల్లా నిడమనూరు మండలం నిడమనూరు,గ్రామ వాస్తవ్యులు వీరపల్లి శ్రీనివాస్ రావు, ధనలక్ష్మి,యొక్క కుమారుడు వీరపల్లి పవన్ కుమార్, నిఖిత ల యొక్క కుమారుడు అయిన వీరపల్లి ధనుష్ సాయి మొదటి పుట్టినరోజు వేడుకలు శాఖాపురం ఫంక్షన్ హాల్ నందు ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో ధనుష్ సాయి అక్క వీరపల్లి శిశిర ,తాతయ్య వీరపల్లి శ్రీనివాస రావు,నానమ్మ,వీరపల్లి ధనలక్ష్మి, మరియు ముఖ్యఅతిథిగా నిడమనూరు సబ్ రిజిస్ట్రార్ అందుగుల విజయ్ కుమార్ ,వినయ్ మరియు కార్యాలయ సిబ్బంది మంగా నాయక్ ,శ్రీవాణి ,లక్ష్మి, దస్తావేజు లేఖర్లు వైద్యం నర్సయ్య ,వైద్యంశివ కుమార్, చింతకుంట్ల గోపాల్ రెడ్డి, షేక్ జహంగీర్ బాబా ,షేక్ షాకీర్ ,షేక్ కలీం ,షేక్ ఆజాద్ ,నాగిళ్ల శ్రీకాంత్ ,షేక్ గాలిబ్ అజహర్,ఎడవల్లి సంతోష్ ,నల్లగంతుల నాగరాజు ,సాహెబ్ జాన్, ఉస్మాన్,వసీం అక్రమ్, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి**
ప్రజా గొంతుక, పరిగి డివిజన్ ప్రతినిధి: (విజయ్ కుమార్)

పరిగి నియోజకవర్గ, పరిగి పట్టణ కేంద్రంలో, మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి నివాసంలో, మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించినారు, మున్సిపల్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఎంపీపీలు జడ్పిటిసిలు చైర్మన్లు వైస్ చైర్మన్లు స్థానిక నాయకులు గ్రామస్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని, ఏర్పాటు చేసిన జాతీయ జెండా కార్యక్రమంలో పాల్గొని భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ మహాత్మా గాంధీ మహనీయుల చిత్రపటానికి పూజ నిర్వహించి జాతీయ జెండాను ఎగరవేయడం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎందరో త్యాగమూర్తుల త్యాగ ఫలితంగానే భారతదేశానికి 1947న స్వాతంత్రం వచ్చిందని అన్నారు, వారు తమ ప్రాణాలను తృణప్రయంగా భావించే దేశం కోసం పోరాడారని పేర్కొన్నారు, వారితో పాటు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఆల



ప్రజా గొంతుక దేవరకద్ర :వికె

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ,డాక్టర్ రాజేంద్రప్రసాద్ లు రాజ్యాంగ అములకు అహర్నిశలు కృషి చేశారని దేవరకద్ర నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి తెలియజేశారు.

భూత్పూర్ మండల పరిధిలోని ఎంపీడీవో ఎమ్మార్వో కార్యాలయంలో గణతంత్ర వేడుకలకు హాజరై ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ

భారత స్వాతంత్ర సమరయోధులు అందరూ స్వాతంత్ర పోరాటంలో వారి జీవితాలను కృషి చేశారని, నాడు భారత త్రివర్ణ పతాకం రెపరెపలాడటానికి ప్రతి ఒక్కరి కృషి చిరస్మరణీయమని, మనం ఎదుగుతూ సమాజం ఎదుగుదలకు సహకరిద్దామని తెలిపారు, నవయుగ యువత నైపుణ్యమైన శక్తివంతులుగా తయారు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు,ప్రజా ప్రతినిధులు, ప్రజలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా గణతంత్ర వేడుకలు

పాపన్నపేట ప్రజా గొంతుక న్యూస్



పాపన్నపేటతో పాటు పలు గ్రామాలలో శుక్రవారం గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి.పాపన్నపేట ఠాణా లో ఎస్సై మహిపాల్ రెడ్డి,ఎంపీడీవో,కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో చందన రెడ్డి, తహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో లక్ష్మణ్ బాబు, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏఈవో నాగ రాజు,ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏడుపాయల దేవస్థాన కార్యాలయం వద్ద ఈవో మోహన్ రెడ్డి జెండాను ఎగరవేసి జాతీయ గీతాలాపన చేశారు.

# ప్రజా గొంతుక కు అభినందనలతో క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజా గొంతుక / బచ్చన్నపేట మండలం

ప్రజా గొంతుక డిజిటల్ ఈ పేపర్ ను, అభినందిస్తూ నూతన క్యాలెండర్ ను కాంగ్రెస్ పార్టీ జిల్లా యువ నాయకులు ఎద్దు హరీష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్తలను ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేస్తూ డిజిటల్ యుగంలో డిజిటల్ ఈ పేపర్ ,వెబ్ న్యూస్, యూట్యూబ్ ద్వారా సమాచారాన్ని ప్రజలకు తెలియజేస్తున్న ప్రజా గొంతుక యజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు తెలియజేయడానికి పత్రికల సహకారం ఎంతైనా అవసరం ఉందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో జర్నలిస్టులకు న్యాయం జరుగుతుందని జర్నలిస్టులకు అండగా కాంగ్రెస్ పార్టీ



ఉంటుందని అన్నారు. జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి నాయకత్వంలో జర్నలిస్టులకు కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుంది అని తెలియజేశారు.

## ఉత్తమ పారిశుధ్య కార్మికురాలిగా ఎంపికైన ఇరిగి వాణీ



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణ మున్సిపల్ ఉత్తమ పారిశుధ్య కార్మికురాలుగా ఎంపికైన ఇరిగి వాణి.మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు చేతుల మీదుగా ఇరిగి వాణీ ప్రశంసా పత్రం అందుకోవడం జరిగినది.అనంతరం చైర్మన్ శాలువాతో సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కామిశెట్టి శైలజ భాస్కర్,మున్సిపల్ అధికారులు రేణు కుమార్ హనుమాన్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ...



రాజాపేట జనవరి 26 ప్రజా గొంతుక న్యూస్ భువనగిరి జిల్లా ప్రతినిధి:

రాజపేట మండలంలోని 14 ఉన్నత పాఠశాలలో పదవతరగతి చదువుతున్న 1478 మంది విద్యార్థులకు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే, బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల ఐలయ్య పరీక్ష ప్యాడ్ లను అందజేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ అన్ని ఉన్నత పాఠశాలలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు బీర్ల ఫౌండేషన్ అభిమానులు విద్యార్థులకు అందజేశారు. వచ్చే ఎస్ ఎస్ సి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఈ సందర్భంగా కోరారు. పరీక్ష ప్యాడ్లు అందుకున్న విద్యార్థులు బీర్ల ఐలయ్యకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు.

## గణతంత్ర వేడుకల్లో పిఎసిఎస్ చైర్మన్



ప్రజా గొంతుక /బచ్చన్నపేట మండలం:

జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం ముందు పి ఎస్ సి ఎస్ చైర్మన్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగరవేసి గౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగాఉపాధ్యక్షులు మద్దికుంట రాధా,పాలకవర్గ సభ్యులుకానుగంటి భానుచందర్, వేముల లక్ష్మణ్ గౌడ్, తరిగొప్పుల శ్రీనివాస్, గడిపే ప్రభాకర్, సిద్ధిని రాములు, సీఈవో బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా గణతంత్ర వేడుకలు .....



మనోహరాబాద్ 26జనవరి(ప్రజా గొంతుక)

మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలో 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని ప్రభుత్వ,ప్రైవేట్ కార్యాలయాలలో శుక్రవారం గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ప్రభుత్వ,ప్రైవేట్ కార్యాలయాలు,పాఠశాలలు,గ్రామ పంచాయతీ కార్యాలయాలతో పాటు,అనుబంధ సంఘాలు గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ నాయకులు మహాత్మా గాంధీ,అంబేద్కర్ చిత్ర పటాలకు పూలమాలలు వేసి మువ్వన్నెల జెండాను ఎగరవేశారు.స్వీట్లు పంపిణీ చేసి,ఒకరికొకరు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.మండలంలోని దండుపల్లి,కోనాయిపల్లి గ్రామాలలోని ప్రైమరీ పాఠశాలలో జరిగిన గణతంత్ర దినోత్సవంలో విద్యార్థులు వివిధ రకాల వేషధారణలో చూసేవారికి ఆనందం కలిగేలా నృత్యాలు,నాటికలు వేసారు.అనంతరం గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన క్రీడల్లో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు.ఈ వేడుకలలో ప్రజాప్రతినిధులు,వివిధ పార్టీల సంఘాల నాయకులు,అధికారులు,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

75వ,గణతంత్ర దినోత్సవ వేడుకలో పాల్గొన్న చౌటుప్పల్ మున్సిపల్ ఛైర్మన్ వెన్ రెడ్డి రాజు.చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని పురపాలక సంఘం కార్యాలయంలో గౌరవ మున్సిపల్ చైర్మన్ శ్రీ వెన్ రెడ్డి రాజు గారు 75వ గణతంత్ర దినోత్సవం వేడుకలు పురస్కరించుకొని అనంతరం గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు చైర్మన్ వెన్ రెడ్డి రాజు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

భారత రత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సారథ్యంలో వ్రాయబడిన భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు జనవరి 26 సందర్భంగా మరోసారి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు....

ఈ కాయక్రమంలో ,వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం కౌన్సిలర్స్ ఎండి బాబా షరీఫ్ కొర్రగోని లింగాస్వామి బత్తుల రాజ్యలక్ష్మి బండమిది మల్లేశ్ అంతటి విజయలక్ష్మి బాలరాజు పాలోజు వనజ అనీల్ కుమార్ ఆలే నాగరాజు కాసార్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి కొయ్యడ సైదులు దండ హిమబిందు అరుణ్ కుమార్ పొలోజు శ్రీధర్ బాబు టాడూరి శిరీష పరమేష్ సుల్తాన్ రాజు సందగల్ల విజయ సతీష్ ఉబ్బు వరమ్మ వెంకటయ్య గోపగోని లక్ష్మణ్ గౌడ్ కామిశెట్టి శైలజ భాస్కర్ మున్సిపల్ అధికారులు స్తానిక ప్రజా ప్రతినిదులు పుర ప్రముఖులు మున్సిపల్ స్టాప్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## అంత్యక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాంమ్మోహన్ రెడ్డి



**కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల):**

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం బండవెల్కిచెర్ల గ్రామానికి చెందిన జనుపల లక్ష్మారెడ్డి టీచర్ స్థానిక సర్పంచ్ భర్త గణతంత్ర్య దినోత్సవంను పురస్కరించుకొని డ్యూటీకి వెళ్తుండగా ఉదయం రోడ్డు ప్రమాదంలో స్వర్గస్థులులైనారు.ఈ విషయాన్ని తెలుసుకున్న పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి–ఉమారెడ్డి దంపతులు సతీసమేతంగా భౌతికకాయానికి సందర్శించి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు.కుటుంబ సభ్యులను ఓదార్చారు.వారి కుటుంబానికి అన్ని వేళలా అండగా ఉంటామన్నారు.తర్వాత పాడే మోసి అంతిమ యాత్రలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు భీంరెడ్డి,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు, బ్లాక్ బి అధ్యక్షులు కర్రె భరత్ కుమార్, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష ఓట్ల మెజార్టీ లక్ష్యంగా మల్లన్న టీం...



ప్రజా గొంతుక న్యూస్ / యాదాద్రి భువనగిరి జిల్లా/బ్యూరో చీఫ్ సురేష్..

కొద్ది రోజుల్లో జరగబోయే పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎలక్షన్..యాదాద్రి భువనగిరి, వరంగల్, ఖమ్మం జిల్లాలో జరగబోయే పట్టభద్రుల.. ఎలక్షన్లో లక్ష ఓట్ల మెజార్టీ విజయం కోసం..తీన్మార్ మల్లన్న టీం ఈరోజు సమావేశం అయ్యారు.

యాదాద్రి భువనగిరి జిల్లా లోని ఎస్ వి కాన్ఫరెన్స్ హాల్ హెూటల్లో కుత్బుల్లాపూర్ , సంగారెడ్డి తీన్మార్ మల్లన్న టీం సంయుక్తంగా పాల్గొన్నారు..రాబోయే కాలంలో జరిగే ఎలక్షన్ల ముందస్తు కార్యాచరణలో భాగంగా గ్రాడ్యుయేషన్ ఎలక్షన్ల ఓటు ఆన్లైన్లో ఎలా నమోదు చేసుకోవాలో ప్రజలను వివరించి చేతులేపరిచే కార్యాచరణ రూపొందించారు.ఈ కార్యక్రమంలో స్టేట్ కమిటీ మెంబర్ సునీత, కుత్బుల్లాపూర్ తీన్మార్ మల్లన్న టీం అధ్యక్షులు దేవేందర్ యాదవ్, టీం సలహాదారుడు గోపాల్ యాదవ్, ప్రధాన కార్యదర్శి వెంకట్ రెడ్డి, సురేష్, సంగారెడ్డి తీన్మార్ మల్లన్న టీం పాల్గొన్నారు...

## బహుమతులు అందజేసిన యూత్ అధ్యక్షుడు దూసరి విజయ్ కుమార్



ప్రజా గొంతుక న్యూస్/లింఘాల ఘనపురం:

మండలంలోని మాణిక్యపురం గ్రామ గవర్నమెంట్ పాఠశాలలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు పాటల పోటీలు నిర్వహించి వారికి శ్రీ గణేష్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు దూసరి విజయ్ కుమార్ బహుమతులు,షీల్డ్స్ ప్రధానం చేయడం జరిగింది.గెలిచిన విద్యార్థులందరికీ బహుమతులు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు ఆటల్లో పాల్గొని బహుమతులు గెలుచుకోవాలన్నారు.క్రీడలతో శారీరక ఉల్లాసంతో పాటు మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు.గెలిచిన విద్యార్థులకు శుభాకాంక్షలు చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ వెంకట్ రాజు,గ్రామ సర్పంచ్ శ్వేత,ఉప సర్పంచ్ రవి,వార్డ్ మెంబర్ మహేష్ మరియు ఎంపీటీసీ బర్ల మాధవి కుమార్,స్కూల్ చైర్ పర్సన్ గంగుల అబ్బులు మరియు గ్రామ ప్రజలు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

### మినీ స్టేడియం,ధర్మకంచలో జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించిన జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య



ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

75 వ భారత గణతంత్ర దినోత్సవం సందర్బంగా జిల్లా ప్రగతి పై సందేశాన్ని వివరించారు జిల్లా కలెక్టర్ సి. హెచ్ శివలింగయ్య.ఈ వేడుకలకు జెడ్పీ చైర్ పర్సన్ భాగ్య లక్ష్మి,జనగామ,స్టేషన్ ఘన్‌పూర్ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి,కడియం శ్రీహరి,అదనపు కలెక్టర్ లు పింకేష్ కుమార్,రోహిత్ సింగ్,డీసిపీ సీతారాం,మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జమున,జనగామ,స్టేషన్ ఘన్‌పూర్ ఆర్‌డిఓలు మురళికృష్ణ,రామ్‌మూర్తి,జెడ్పీ సిఇఓ అనిల్‌కుమార్,కలెక్టరేట్ ఎఓ రవిందర్, డిఆర్‌డిఓ మొగులప్ప, సిపిఓ ఇస్మాయిల్,జిల్లా పౌరసరఫరాల అధికారి రోజారాణి, జిల్లా విద్యాశాఖాధికారి కె.రాము, వివిధ శాఖల జిల్లా అధికారులు, విద్యార్థినీ,విద్యార్థులు, తదతరులు పాల్గొన్నారు.సాంస్కృతిక ప్రదర్శనల అనంతరం వివిధ శాఖలలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన అధికారులకు,సిబ్బంది కి,జిల్లా కలెక్టర్ సి.హెచ్. శివలింగయ్య ,డిసిపి,అదనపు కలెక్టర్ల చేతుల మీదుగా ప్రశంసాపత్రాలను అందించారు.సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చిన విద్యార్థుల అందరికి పార్టీసిపేషన్ సర్టిఫికెట్ లను ప్రత్యేకంగా

అంగన్వాడీ పిల్లలకు 15 మందికి వాటర్ బాటిల్ బహుకరణ చేశారు.మైత్రేయ కళాక్షేత్రం కూచిపూడి విద్యార్థులను కలెక్టర్ శాలువా తో సత్కరించారు.ఈ వేడుకలకు హాజరైన స్వాతంత్ర సమర యోధులు లింగాల ఘనపురం మండలం కళ్లెం గ్రామం కు చెందిన బహుదూర్ సింగ్ ను జిల్లా కలెక్టర్ సి.హెచ్. శివలింగయ్య శాలువాతో సత్కరించారు.పోలీస్, డి.ఎం%ం%హెచ్.ఒ,జిల్లా గ్రామీణభివృద్ధి శాఖ,హార్టికల్చర్, ఐ.సి.డి.ఎస్,పాడి పరిశ్రమాభివృద్ధి/ సహకార సంస్థ,చేనేత /పాడి పరిశ్రమాభివృద్ధి /సహకార సంస్థ, పౌర సరఫరా శాఖ,వ్యవసాయ శాఖ,అటవీ శాఖ,జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ,మత్స్య శాఖ,విద్య శాఖ,ప్రజాపాలన (స్పెషల్ ),జిల్లా పర్యాటక శాఖ,పశు వైద్య%ం% పేదరిక నిర్మూలన శాఖ,మెప్మా,ప్రొహిభిషేన్ %ం%ఎక్సైజ్ శాఖ తదితర శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ లను జిల్లా కలెక్టర్,అదనపు కలెక్టర్ లు రోహిత్ సింగ్,పింకేష్ కుమార్ తిలకించారు.స్టాల్స్ ని తిలకించిన అనంతరం దివ్యాలుంగులకు సధరన్ సర్టిఫికెట్ లను అందించారు.ఈ సందర్భంగా చేనేత,టెక్స్టైల్స్ శాఖ వారు జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్యనుశాలువాతో సత్కరించారు.జనగామ బస్ డిపోకు కేటాయించిన నూతన బస్సును అదనపు కలెక్టర్లు రోహిత్ సింగ్,పింకేష్ కుమార్,డిసిపి సీతారాంతో కలిసి జిల్లా కలెక్టర్ శివలింగయ్య ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో డిపోమేనేజనర్ జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

పెద్దవంగర జనవరి 26(ప్రజా గొంతుక )

స్వేచ్ఛ,సమానత్వం, సౌభ్రాతృత్వం మూల స్తంభాలుగా రాజ్యాంగాన్ని రూపొందించి,దేశంలోని అన్ని వర్గాల ప్రజలు కుల,మత బేధం లేకుండా,విద్య,వైద్య,ఆర్థిక, రాజకీయ,సాంస్కృతిక రంగాలలో అభివృద్ధి చెందడానికి బాటలు వేసిన మహనీయులు డా. బి.ఆర్ అంబేద్కర్ గారేనని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య పెద్దవంగర అన్నారు.75వ గణతంత్ర దినోత్సవం సందర్బంగా పెద్దవంగర మండల బీ ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో డా. అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించి,జాతీయ జెండాను ఎగరావేయడం జరిగింది.ఈకార్యక్రమంలో ఎంపీపీ ఈదురు రాజేశ్వరి,మాజీ ఎఫ్ఎసీఎస్ వైస్ చైర్మన్ ముత్తినేని శ్రీనివాస్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్, మండల నాయకులు వి.జ్ఞానేశ్వర చారి, బొమ్మెరాబోయిన రాజు,గ్రామ పార్టీ అధ్యక్షులు బోనగిరి లింగమూర్తి,ఆరుట్ల వెంకట్ రెడ్డి,నీలం సోమయ్య, భూక్యా దాస్రు, రాసాల వెంకన్న,గంట్లకుంట ఎంపీటీసీ సభ్యురాలు ఈరెంటి అనురాధ,మోత్య తండా సర్పంచ్ ధరవత్ భీమా,రైతు కోఆర్డినేటర్లు టీ.మల్లికార్జున చారి,ఈరెంటి శ్రీనివాస్, మండల యూత్ అధ్యక్షులు కాసాని హరీష్, యూత్ ప్రధాన కార్యదర్శి కూతురు అనుదీప్,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చిలుక బిక్షపతి, మండల పార్టీ ఆర్గనైజింగ్ కార్యదర్శి గద్దల వెంకన్న,మండల పార్టీ సంయుక్త కార్యదర్శి బోదేపల్లి అశోక్,పెద్దవంగర ఉపసర్పంచ్ శ్రీరాం రాము,బీఆర్ఎస్ నాయకులు చిలుక సంజీవ, చెరుకు యాకయ్య, అనపురం యాకయ్య, రాయరాపు స్వామి, జలగం మల్లేష్,జలగం జంపయ్య,ఓరుగంటి మహేష్, దంతలపల్లి సోమేశ్వర్ చిలుక



మహేష్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ములుగులో జాతీయ జెండా పోల్ కు విద్యుత్ వైర్లు తగిలి ఇద్దరు యువకులు మృతిమృతుల కుటుంబాలను పరామర్శించిన మంత్రి సీతక్క.

ప్రజా గొంతుకన్యూస్/ ములుగు/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.

ములుగు: 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ములుగు జిల్లా కేంద్రానికి చెందిన బొడ అంకిత్ ల్యాడ విజయ్, బోడ కళ్యాణ్ చక్రి లు జాతీయ జెండా పోలు కరెంట్ తీగలకు తాకి ప్రమాదం లో గాయపడగా బొడ అంకిత్( 35), ల్యాడ విజయ్( 25)లు మరణించగా కళ్యాణ్ చక్రి స్వల్ప గాయాలు కావడం తో వారిని ములుగు జిల్లా హాస్పటల్ కు తరలించగా హుటాహుటిన హస్పట్లకు చేరుకొని బాధిత కుటుంబాలను పరామర్శించి మృతుల కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి 5 లక్షల ఎక్స్ గ్రేషియ తో పాటు తక్షణ సహాయం 10 వేల ఆర్థిక సాయం అందించిన మంత్రి సీతక్క. ఈ సందర్భంగా మాట్లాడుతూ వేడుకలు జరిగేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఈ ఘటన దురదృష్టకరమని బాధిత కుటుంబాలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం ఉంటుంది మృతి చెందిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ గాయపడిన కల్యాణి చక్రి కి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా, బ్లాక్ మండల, గ్రామ నాయకులు



కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ఓదెల మల్లన్నను దర్శించుకున్న మాజీ మంత్రి. మాజీ ఎమ్మెల్యే



ప్రజా గొంతుక ఓదెల :

పెద్దపల్లి జిల్లా ఓదెల శ్రీ మల్లిఖార్జున స్వామి వారిని శుక్రవారం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి కలిసి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ఈ.ఓ సదయ్య డైరెక్టర్లు ఎమ్మెల్యేకు స్వామి ప్రతిమను బహూకరించి ప్రసాదాన్ని అందించారు. అనంతరం ఎల్లమ్మతల్లి, శివాలయం, రామాలయంలను సందర్శించి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ గంట రాములు, యంపిపి కూనారపు రేణుక దేవి, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ మరియు ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రభుత్వ వైద్యశాల ఆవరణలో అన్నదానం



ప్రజా గొంతుక గద్వాల టౌన్...

...... జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాల ఆవరణలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పి . జ్యోతి నరేందర్ రెడ్డి దంపతులు వారి కుమారుడు అశ్విక్ శ్రీయాన్ రెడ్డి జన్మదినం సందర్భంగా శుక్రవారం నాడు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.నది అగ్రహారం శ్రీ కళ్యాణ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయ అన్నదాన ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ అన్నదాన కార్యక్రమం జరిగింది.దాదాపు 200 మందికి అన్నదానం చేశారు .ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చే వారు ఎక్కువగా గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే పేద ప్రజలు ,వారికి సహాయకులుగా వచ్చేవారికి ఈ అన్నదాన కార్యక్రమం ఎంతోమందికి ఉపయోగపడుతుందని శ్రీ కళ్యాణ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయం అన్నదాన ట్రస్టు నిర్వాహకులు మరిడి శ్రీకాంత్, బాలాజీ, వెంకటరమణ లు తెలిపారు.

## జ్యోతి మోడల్ స్కూల్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



ప్రజా గొంతుక/బచ్చన్నపేట మండలం

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం కొన్నే గ్రామంలోని జ్యోతి మోడల్ స్కూల్ లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జ్యోతి మోడల్ స్కూల్ కరస్పాండెంట్ పసుల రాములు మాట్లాడుతూ, ఎంతోమంది నాయకుల, మేధావుల త్యాగ ఫలితం వల్ల మనం ఈ స్వేచ్ఛ వాయువులు పిలుస్తున్నామని, భారతదేశం స్వాతంత్ర, గణతంత్ర దేశంగా అభివృద్ధి పథంలో ముందుకు నడవడంలో ఎంతో మంది నేతల కృషి ఉందని అన్నారు. జనవరి 26, 1950 న భారతదేశం గణతంత్ర రాజ్యాంగ ఏర్పడిందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులతో గ్రామంలో భారీగా ర్యాలీ నిర్వహించి, జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం విద్యార్థులకు మిఠాయి పంపకాలు చేయడం జరిగింది.




## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపిన గోశిక రాజేశం



ప్రజా గొంతుక ఓదెల :

ఉద్యమ రథసారథి ప్రొఫెసర్ కోదండరాం కి గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా నియమించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు , అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో గోషిక రాజేశం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి. సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆవుల ముత్తయ్య. మాధవ రెడ్డి. వీరా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపీడీవో కార్యాలయంలో రిపబ్లిక్ డే వేడుకలు



జెండా ఎగరవేసిన ఎంపీపీ దీద్యాల జయమ్మ శ్రీనివాస్
హాజరైన బీఆర్ఎస్ పార్టీ శంషాబాద్ మండల అధ్యక్షులు చంద్ర రెడ్డి
పాల్గొన్న మహిళా నాయకురాలు దీపా మల్లేష్

షాద్ నగర్ :జనవరి 26(ప్రజా గొంతుక)

శంషాబాద్ మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు విద్యాల జయమ్మ శ్రీనివాస్ అధ్యక్షతన ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మనకు 1947 లోనే స్వాతంత్రం వచ్చినప్పటికీ 1950 జనవరి 26న రాజ్యాంగబద్ధమైన హక్కులను మనం సాధించుకున్నాం అందుకే ఈరోజు గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నామని ఆయన గుర్తుచేశారు.మనకు స్వాతంత్రం వచ్చినప్పటికీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అధ్యక్షుడిగా కమిటీ ద్వారా చేసినటువంటి రాజ్యాంగం జనవరి 26 నుంచి అమల్లోకి వచ్చిందని వారన్నారు. హక్కులు పొందుటకు అన్ని రంగాలలో రిజర్వేషన్లు కల్పించుటకు ఈ రాజ్యాంగం ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో శంషాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చంద్రారెడ్డి .వైస్ ఎంపిపి నీలం మోహన్ నాయక్ , ఎంపిడివో వసంత లక్ష్మి , ఎంపివో ఉషా కిరణ్, ఎ. ఓ కవిత , ఎ.ఇ యాదగిరి రెడ్డి , ఆర్.ఐ సంజయ్, మహిళ సమక్య అధ్యక్షులు దీపా మల్లేష్, వివిధ గ్రామాల ఎంపిటిసి లు, సర్పంచులు, కార్యదర్శులు వివిధ శాఖల అధికారులు,నాయకులు తధితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర మాజీ ప్యానల్ స్పీకర్ :జుక్కల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే హన్మంతు షిండే



(ప్రజా గొంతుక న్యూస్ జుక్కల్ జనవరి 26)

కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం లోని బిచ్కుంద బి.ఆర్.ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణా రాష్ట్ర అసెంబ్లీ మాజీ ప్యానల్ స్పీకర్ %ద% జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంతు షిండే, జెండాను ఎగురవేసి, గౌరవ వందనం చేయడం జరిగింది. అనంతరం మద్నూర్ మండలంలోని ఎంపీపీ %ద% ఎంపిడిఓ కార్యాలయంలో జెండా కార్యక్రమంలో పాల్గొన్నారు. మద్నూర్ లో %×ఖూ% ఆఫీస్ స్త్రీ శక్తి ఉపాధి హామీ భవనము నందు మరియు మద్నూర్ సొసైటీ ఛైర్మన్ శ్రీనివాస్ పటేల్,అధ్వర్యంలో సొసైటీ లో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొన్నారు. వారితో పాటు బిచ్కుంద %ద% మద్నూర్ మండల స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు, అధికారులు, కార్యకర్తలు , యువ నాయకులు, చైర్మన్లు, సర్పంచులు, ఎంపిటిసిలు, వార్డ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ దేశభక్తి కలిగి ఉండాలి



మహమ్మదాబాద్ ఎస్సై సురేష్విద్యతోపాటు అన్ని రంగాల్లో రాణించాలి
శ్రీ అక్షర గ్రామర్ స్కూల్ చైర్మన్ మోహన్ రెడ్డిఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు
ప్రజా గొంతుక న్యూస్మహమ్మదాబాద్ జనవరి 26

మహబూబ్ నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండలం

ప్రతి ఒక్కరూ దేశభక్తి కలిగి ఉండాలని విద్యార్థి దశ నుండే దేశభక్తి భావాలు కలిగి ఉండాలని మహమ్మదాబాద్ ఎస్సై సురేష్ తెలిపారు. విద్యార్థులు విద్యతోపాటు ఆటపాటలు అలాగే దేశభక్తి గేయాలు లాంటి వాటిని నేర్చుకుంటే దేశం పట్ల గౌరవం అలాగే స్వాతంత్ర సమరయోధుల జీవిత చరిత్రలు కూడా నేర్పడం వల్ల విద్యార్థులకు దేశభక్తి పెంపొందుతుందని శ్రీ అక్షర గ్రామర్ స్కూల్ చైర్మన్ మోహన్ రెడ్డి అన్నారు శుక్రవారం మహమ్మదాబాద్ మండలంలోని దేశాయపల్లి గేట్ శ్రీఅక్షర గ్రామ స్కూల్లో గణతంత్ర వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులు చదువుతో పాటుగా అన్ని రంగాలలో ప్రావీణ్యం సంపాదించాలని మరియు ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు వారి యొక్క ఆటపాటలతో సందడిగా వేడుకను జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రైబల్ సాంగ్ చాలా ఆకర్షణీయంగా అందరిని ఆకట్టుకోవడం జరిగింది ఆటలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థినిలకు బహుమతులు అందించారు. ఈ సమావేశంలో. దేశాయపల్లి గ్రామ సర్పంచ్ రఘు. పాఠశాల కరస్పాండెంట్ ప్రహ్లాద్ రెడ్డి, ప్రిన్సిపల్ రాజేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీలత, నాగమణి, రాజేశ్వరి, గాయత్రి, రేష్మ, కృష్ణమ్మ, నాగమణిషా, మరియు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొనడం జరిగింది